17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
05 సోమవారం, ఆగస్టు 2024 పేజీలు: 08

# మాతమ్మ తల్లిని దర్శించుకున్న పంతగాని

## ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్ :పుల్లంపేట మండలం కొండం పల్లి లో వెలసిన మాతమ్మి తల్లిని గ్రామస్తులు ఆహ్వానం మేరకు టిడిపి సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. అలాగే గ్రామస్తులు ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుల్లంపేట మండలంలో మాతమ్మ తల్లిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని, తల్లి ఆశీస్సుల కోసం గ్రామస్తులు తన ఆహ్వానించడం చాలా ఆనందాన్ని ఇచ్చిందని, గ్రామస్తులతోపాటు ప్రతి ఒక్కరూ మాతమ్మ తల్లి ఆశీస్సులతో సుఖంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉండడంతో ప్రతి ఒక్కరికి మంచి జరుగుతుందని, ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలకు అత్యంత మేలు జరుగుతుందని, 8లో

# గండి వీరాంజనేయ స్వామి వారికి శ్రావణ శోభ

## నేటి నుంచి శ్రావణమాసం ప్రారంభం

## 10న తొలి శనివారం





4లో

చక్రాయపేట, మేజర్‌న్యూస్: పులివెందుల నియోజకవర్గం చక్రాయపేట మండలం మారెళ్ళ మడక పంచాయతీ పరిధిలో మారెళ్ళ మడక పంచాయతీ పరిధిలోగల గండి క్షేత్రంలో వెలసిన శ్రీ వీరాంజనేయ స్వామి వారికి శ్రావణ శోభ సంతరించుకోనుంది. సోమవారం నుంచి శ్రావణమాసం ప్రారంభం కానుంది. ఈనెల 10వ తేదీన తొలి శ్రావణ శనివారం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. ఏటా శ్రావణ మాసంలో వీరాంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ ఉత్సవాలకు స్థానికంగానే కాకుండా సుదూర ప్రాంతాల నుంచి లక్షలాది మంది భక్తులు ఆంజనేయ స్వామిని దర్శించుకుంటారు.

**ఆలయ చరిత్ర:**

గండి క్షేత్రంలో ఎదురెదురుగా ఉన్న రెండు కొండల నడుమ ఉత్తర దిశగా ప్రవహిస్తున్న పాపాగ్ని నది ఒడ్డున వీరాంజనేయ స్వామి ఆలయం ఉంది. కడప జిల్లాలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రాలలో గండి క్షేత్రం ఒకటి. ఇక్కడ ప్రతి శనివారము వీరాంజనేయ స్వామికి మొక్కులు తీర్చుకోవడం భక్తుల ప్రత్యేకత. శ్రీరామచంద్రుడు

# ఇచ్చిన మాట నిలుపుకోవడం సీఎం చంద్రబాబు ధ్యేయం

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



కడప ఐటిఐ సర్కిల్ మేజర్ న్యూస్: ఇచ్చిన మాట నిలుపుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబు ద్యేయమని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. కడప ఆర్టీసీ డిపో వద్ద నూతన ఆర్టీసీ బస్సులను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఇదివరకే కొన్ని నెరవేర్చామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రమాణం స్వీకారం చేసిన రోజున ఐదు పథకాలపై తొలి సంతకం చేశారని, వాటిని పూర్తిస్థాయిలో అమలు చేసిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. అలాగే సూపర్ సిక్స్ పథకంలో భాగంగా ఈనెల 15వ తేదీన అన్నా క్యాంటీన్లు, మహిళలకు ఉచిత ప్రయాణము వంటి ప్రయోజిత కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రతి సమస్యకు పరిష్కారం అందించడమే ఎన్ డి ఏ ప్రభుత్వ లక్ష్యమన్నారు. చంద్రబాబుతోనే ప్రజా సంక్షేమం సాధ్యమన్నారు. ఆచరణకు యోగ్యమైన అన్ని పథకాలను ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, పోలిట్‌బ్యూరో సభ్యులు ఆర్. శ్రీనివాసుల రెడ్డి, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ భూబాధితులకు అండగా పోరాడుతాం

## భూ కబ్జాలకు మాజీ మంత్రి పెద్దిరెడ్డి నైతిక బాధ్యత వహించాలి
## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



మదనపల్లె టౌన్, మేజర్‌న్యూస్ : రెవెన్యూ భూబాధితులకు అండగా పోరాడుతామని,రెవెన్యూ అధికారులు భూకబ్జాదారులు కలిసి వారు చేసిన అవినీతి అక్రమాలను బయటపడకుండా చూడ్డం కోసమే ప్రభుత్వ రికార్డులను తగలబెట్టారని,భూ కబ్జాలకు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నైతిక బాధ్యత వహించాలని, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు.మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రభుత్వ రికార్డుల కాల్చివేతను నిరసిస్తూ ఆదివారం రెవెన్యూ భూబాధితులతో సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ సర్కిల్లోని రాజ్ భవన్ ఫంక్షన్ హాల్ నందు రెవెన్యూ భూబాధితులతో సమావేశాన్ని సిపిఐ జిల్లా కార్యద్శి పిఎల్ నరసింహులు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ రాజకీయ పలుకుబడితో పేద ప్రజల భూములను లాకొన్నారని, అనేక మంది పేదలు తమ భూములను బలవంతంగా లాక్కున్నారని, మాభూములు మాకు ఇప్పించండని మదనపల్లి 8లో

# డ్వాక్రా లీడర్ల మాయ(మనీ) లీలలు...!

## గ్రూపులో లోన్ వస్తే సభ్యుల ముక్కు గుంజుడు
## గతంలో 2వెలకుపైన్...ఇప్పుడు1000 అయినా ఇవ్వాల్సిందే
## లీడర్లకు, అనిమెటరుకు భయపడుతున్న సభ్యులు

ప్రొద్దుటూరు క్రైమ్, మేజర్‌న్యూస్ : మనిషికి ఏ ఒక్క అవకాశం దొరికినా ఎదుటివారిని దొచేయ్యాందే. అది పదవైన కాకపోయినా... గ్రూపులో ఒకరిని లీడరుగా సభ్యులను ఎంచుకుంటే అగ్రూనే ముంచాలన్న అలోచన లీడర్లకు, యానిమెటరుకు వస్తె సభ్యుల ఆవేదన అద్దం పడుతుందిలా...! ఆవివరాల్లోకి వెళితే... గత కొన్ని సంవత్సరాలుగా డ్వాక్రా సభ్యులకు రుణమాఫీ, వడ్డిమాపి, అంటూ ప్రభుత్వాలు చెప్పడంతో దాదాపు ప్రతిమహిళ ఆశతో డ్వాక్రాలో చేరారు. అయితే ఇక్కడే వారు పప్పులో కాలేశారు. లీడర్లకు,అనిమెటర్లకు బలిపశువులైతామని తెలుసుకోలేక పోయారు. తీరా చూస్తే బయటీవడ్డే మెలనుకుంటూ సభ్యులు ఆవేదనచేందున్నారు. ఒకమహిళ బ్యాంకులో తీసుకున్న కంతులకు తోడు రూపాయి వడ్డీ, పొదుపు కట్టాలి. ప్రభుత్వం చెప్పిన పావలా వడ్డీకి బదులు రూపాయి వడ్డిని సభ్యులదగ్గర బ్యాంకు జమచేసుకుంటుంది. ఈమొ త్తన్ని రుణం చివర్లో అదనంగా తీసుకున్న వడ్డీని బ్యాంకులో జమ చేస్తామని చెప్పి చేస్తారు. అంతవరకూ బాగానే ఉన్నా అసలు కద సభ్యులకు ఇక్కడే లీడర్ల రూపంలో మొదలవుతుంది.

**లోనువస్తే వెయ్యి,రెండువేలు...బ్యాంకు ఖర్చులు..ఇలా**

బ్యాంకులో ఇచ్చిన రుణం మొత్తంచెల్లించాక మళ్ళి లోనువస్తుందకున్న అసలను క్షణాల్లోనే సభ్యులకు లీడర్ల మాయ గుర్తుకు వస్తూ , ఈసారి రుణంలో ఎంత గుంచుతుందోనని దిగులుమొదలవుంది. తక్కువ అతితక్కువైన వేయ్యా, రెండువెల్లా, అంతకంటే ఎక్కువ అనే భయం. అంతివ్వలేమంటే నిన్ను డ్వాక్రా నుండి తీసేస్తామని బయపేట్టడంతో తప్పని పరిస్తతుల్లో లీడర్లకు ముట్టచెప్పే పస్థితి. లీడర్లు అనిమేటరుకు ఈ డబ్బు ఇవ్వాలని చెప్పడంతో సభ్యులు తప్పని పరిస్థితుల్లో లీడరుకు ఆమేడిమాండు చేసి మొత్తాన్ని ఇస్తున్నారు. ఇవేకాకుండా ప్రతినెలా బ్యాంకుకు వెళ్లి డబ్బు కట్టాలని లీడర్ 20నుండి30 రూపాయలు గుంజుతుంది. అంతటితో అయిపోలేదు...మళ్ళి సభ్యత్వ రుసుము అంటూ ప్రతి ఆరు నెలలకు 20నుండి30 రూపాయలు లీడర్ వసూలుచేస్తుంది. ఒకసారి డ్వాక్రా సభ్యులయ్యాక ప్రతి ఆరునెలలకు సభ్యత్వ రుసుము ఎందుకొ అర్థంకావడంలేదు. ఈ సభ్యత్వ డబ్బు అనిమెటరుకు ఇవ్వాలని లీడర్ చెప్పడంతో తప్పని పరిస్థితుల్లో ఇస్తున్నారు.ఈ విధంగా సభ్యులను వెదిస్తోవుంటే డ్వాక్రా కంటే బయటి రుణమే మేలని సభ్యులు కొందరు మధ్యలోనే మానేసే పరిస్థితి నెల కొంది.

**ఉన్నతాధీకరులు దృష్టి సారించాలి**

చిన్నకుటుంబాలు ఎంతో ఆశతో డ్వాక్రాలో చేరితే ఇన్నిసమస్యలు వస్తూవున్న అనిమెటర్లలపై, లీడర్లపై చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తున్నాయి.

## కరువు రక్కసి కరాల నృత్యం చేస్తోంది

### డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: జిల్లాలో కరవు రక్కసి కరాల నృత్యం చేస్తోందని కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ఆవేదన వెలిబుచ్చారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొందన్నారు. ఖరీఫ్ సాగు లక్ష్యం 79,115 హెక్టార్లలో కాగా కేవలం 17 వేల హెక్టార్లలో మాత్రమే రైతులు సాగు చేశారన్నారు. వర్షాలు లేక 7 వేల హెక్టార్లలో పంట ఎండిపోయిందన్నారు. మిగతా పంట ఎండిపోయేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఇప్పటికే ఎండిపోయిన పంటలను రైతులు దున్నేస్తున్నారని తులసిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం యెన్యూమరేషన్ చేసి, రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

## విశ్వమోహిని యామిని కృష్ణమూర్తికి నివాళి

### డా చింత కుంట శివారెడ్డి



కడప ఎర్రముక్కపల్లె మేజర్ న్యూస్: యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో సిబ్బంది, పాఠకులు కలసి ఆదివారం నాట్యమయూరి యామిని కృష్ణమూర్తి చిత్రపటానికి పూలు సమర్పించి నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డా చింతకుంట శివారెడ్డి మాట్లాడుతూ యామిని కృష్ణమూర్తి శనివారం డిల్లీలో కన్నుమూశారన్నారు. బాల్యం నుండే వారికి నాట్యంపై మక్కువ ఎక్కువని, తన 17వ ఏటనే మద్రాసులో తొలి ప్రదర్శన ఇచ్చారన్నారు. 1990లో 'యామిని స్కూల్ ఆఫ్ డ్యాన్స్'ను ఏర్పా టుచేసి అనేక మందికి శిక్షణని చ్చారన్నారు. వారి ప్రతిభకు తార్కాణంగా పద్మశ్రీ, పద్మ భూషణ్, పద్మవిభూషణ్‌లు వరించాయన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన నర్తకిగా సేవలందించారన్నారు. 'క్షీరసాగర మథనం'లో విశ్వమోహిని పాత్రలో గొప్పగా అభినయించి 'విశ్వమోహిని'గా కీర్తిగడిర చారన్నారు. బ్రౌన్ గ్రంథాలయం గ్రంథాలయ సహాయకులు జి.హరిభూషణ రావు మాట్లాడుతూ 1989లో విడుదల్కైన 'చందనీర్' అనే బెంగాలీ సినిమాలో 'డాక్టర్ యామినీ కృష్ణమూర్తి' అనే తన పాత్రలోనే ఆమె నటించింద న్నారు. పాఠకుడు ఎద్దుల జయ శంకర్ రెడ్డి మాట్లాడుతూ తన యామిని కృష్ణమూర్తి తన స్వీయ చరిత్రను 'ఏ పేషన్ ఫర్ డాన్స్' శీర్షికతో ఆంగ్లంలో రాశారన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సిబ్బంది నీలకం॑ఠేశ్వర్, శ్రీను, పాఠకులు సురేష్‌రెడ్డి, వెంకట సుబ్బయ్య, డి.వి.చంద్ర శేఖర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ధర్మ ప్రాముఖ్యత కై కృషి





పుల్లంపేట, మేజర్ న్యూస్ హిందూ ధర్మ ప్రాముఖ్యతకై తమ పై నమ్మకం ఉంచి అప్ప గించిన బాధ్యతలను సమర్థ వంతంగా నిర్వహిస్తా మని పుల్లంపేటకు చెందిన జయసింహ, మణికంఠ, మనోహర్ రెడ్డి తెలియజేశారు. ఆదివారం తిరుపతి జిల్లాలో జరిగిన విశ్వ హిందూ పరిషత్ ప్రాంత విస్తృత స్థాయి సమావేశాలలో బాగంగా అన్నమయ్య జిల్లా పుల్లంపేటకు చెందిన వై ఎన్ జయ సింహా స్వామి నీ జిల్లా సహ కార్య దర్శి గాను, జిల్లా ధర్మ చర్య సంపర్క ప్రముఖులు గా ఇప్పలపల్లి మనీ కంఠని, బజరంగ్ దల్ జిల్లా సహ సమయోజిక్ గా కమలాపురం మనోహర్ రెడ్డి ని ప్రాంత కార్య వర్గ కమిటీ సభ్యులు నియమించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచిన కమిటీ సభ్యుల నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు హిందూ ధర్మాన్ని కాపాడేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని, హిందూ ధర్మం యొక్క విశిష్టతను ప్రతి ఒక్కరు తెలుసుకునేలా చర్యలు చేపడతామని వారు తెలియజేశారు.

## అఫ్జల్ ఖాన్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన ఎన్ఆర్ఐలు



కడప ఏడురోడ్లు మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ కడప అసెంబ్లీ ఇన్చార్జి అఫ్జల్ ఖాన్ సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ లో పలువురు ఎన్ ఆర్ ఐ లు చేరారు వీరిలో రఫీ ఖాన్, అబ్దుల్ సలాం లు ఉన్నారు ఈ సందర్భంగా అఫ్జల్ ఖాన్ మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ముస్లింలకు చాలా మేలు జరిగిందని చెప్పారు ముస్లింలకు 4/%శాతం రిజర్వేషన్ కల్పించారని అన్నారు మైనార్టీలోన్స్ కల్పించాలని హజ్ యాత్రికు లకు ప్రత్యేక ప్యాకేజీ కేటాయించేవారని ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రాజీవ్ ఆరోగ్యశ్రీ ,108 అంబులెన్స్ సర్వీస్, ఇందిరమ్మ హౌసెస్, ఫీజు రీయింబర్స్మెం ట్, జలయజ్ఞం ఇలాంటి అనేక పథకాలు ప్రవేశపెట్టి వారికి జీవితాలలో వెలుగు నింపారని కొనియాడారు, ప్రస్తుతం కేంద్ర బిజెపి ప్రభుత్వం పరిస్థితి చూస్తే రేపో మాపో కేంద్రంలో బీజేపీ పడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు దేవుని దయ వల్ల ఇదే జరిగితే కేంద్రంలో కాంగ్రెస్ గవర్నమెంట్ వస్తుందని అప్పుడు ప్రధాని గా రాహుల్ గాంధీ అవుతారని, దేవుని దయవల్ల రాహుల్ గాంధీ పిఎం అయితే ఆయన ఆశీస్సులతో వైఎస్ షర్మిల రెడ్డి ఆధ్వర్యంలో ఏపీకి ప్రత్యేక హోదా, కడప స్టీల్ ప్లాంట్, విశాఖ స్టీల్ ప్లాంట్ డెవలప్మెంట్ జరుగుతుం దని ఆశాభావం వ్యక్తంచేశారు అదేవిధంగా రాయలసీమలోనే కడప ఎయిర్పోర్ట్ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ గా తీర్చిదిద్దే విధంగా కృషి చేస్తామన్నారు. వైయస్సార్ అడుగుజాడల్లో నడుస్తున్న వైఎస్ షర్మిల రెడ్డి ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి కాబోయే పీఎం రాహుల్ గాంధీ నేతృత్వంలో కృషి చేస్తారని అలాగే ఏజెంట్ల చేతిలో మోసపోయి గల్ఫ్ దేశాలకు వెళ్లి ఇబ్బందులు పడుతున్న వారికి వారి హక్కులు కల్పించేలా ప్రత్యేక చట్టం తీసుకొ స్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ ఎన్ ఆర్ ఐ వింగ్ ఏర్పాటు చేసి ఆ వింగ్ ద్వారా అక్కడ ఉన్న భారతీ యుల కష్టాలను సమస్య లను తీర్చే విధంగా కృషి చేస్తూ వారి సమస్య లను పరిష్క రించేలా ప్రయత్ని స్తామన్నారు..

## వీర చౌడేశ్వరి దేవి జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం



రాజంపేట ,మేజర్ న్యూస్ రాజంపేటలోని పాత బస్టాండ్ నందు వీర చౌడేశ్వరి దేవి అమ్మవారి జయంతి సందర్భంగా ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగల ఆదినారాయణ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ తోగట వీర క్షత్రియులకు ముఖ్యంగా అమ్మవారి భక్తులకు ఎంతో పవిత్రమైన రోజుది చౌడేశ్వరి అమ్మవారు జయంతిని ఎంతో భక్తిశ్రద్ధలతో ఎంతో భక్తిశ్రద్ధలతో భక్తులందరూ జరుపుకుంటారని ఈ సందర్భంగా అమ్మవారి భక్తులు ఎవరు కూడా ఆకలితో ఉండకూడదని అమ్మవారి జయంతి నాడు ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా శుభ పరిణామం అని మన రాయలసీమ లోని నంద్యాల జిల్లాలో నందవరంలో చౌడేశ్వరి అమ్మవారి జన్మించినారు వారి ఆలయం అక్కడ ఎంతో ప్రసిద్ధిగాంచినది భక్తుల అందరి పైన అమ్మవారి కృపాకటాక్షాలు ఉండాలని అమ్మవారి చల్లని చూపులు భక్తులు అందరిపై ఉండాలని వారు కోరుకున్నారు ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి సూర్యచంద్ర పార్లమెంటు నాయకులు తోట నగేష్ బిజెపి ఓబీసీ మోర్చా ఆర్టిఐ సెల్ కన్వీనర్ పి మహేష్ బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి వి.వి రమణ బిజెపినాయకులు కేశ్రీనివాసులు చెన్నయ్య నరసింహులు పాల్గొన్నారు.

## నీటి సమస్య పరిష్కారం



పుల్లంపేట మేజర్ న్యూస్ కొన్ని సంవత్సరాలనుండి రంగం పల్లి ఆరుంధతివాడ వున్న త్రాగు నీటి సమస్యకు పరిష్కారం లభించింది. ఎన్నికల ముందు ప్రస్తుత రైల్వే కోడూరు ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్, టిడిపి మహిళా నాయకు రాలు ముక్కా వరలక్ష్మి త్రాగునీటి సమస్య ను చూసి మన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత త్రాగునీటి సమస్య ను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. చెప్పిన మాటకు నిలబెట్టుకుంటూ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత అరుంధతివాడ కు బోర్ వేపించడం జరిగింది. అరుంధతి వాడ ప్రజలు తమ సమస్యను పరిష్కరించినందుకు ఆనందం వ్యక్తపరిచినారు. రంగంపల్లి పంచాయితీ అభివృద్ధికి పాటు పడతాము అని ఎమ్మెల్యే అరవ శ్రీధర్, టిడిపి యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి తెలియజేసారు, ఈ కార్యక్రమములో జీకే వెంకటసుబ్బారెడ్డి, సింగమాల మల్లికార్జున రెడ్డి, రెడ్డియ్య రెడ్డి, కంచర నరసింహారెడ్డి, పోల్లేపల్లి నరసిం హులు, ప్రసాద్, హేమంత్ కుమార్ పాల్గొన్నారు.

## చౌడేశ్వరి దేవి జయంతి వేడుకలు



జమ్మలమడుగు మేజర్ న్యూస్ జమ్మలమడుగు పట్టణంలో ఘనంగా చౌడేశ్వరి దేవి వేడుకలను ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు ఆదివారం ఉదయం జమ్మలమడుగు పట్టణంలో కొలువైన శ్రీ చౌడేశ్వరి దేవి ఉత్సవాలతో నిర్వహించడంతో పాటు 650 కలశ బిందెలతో గ్రామోత్సవం నిర్వహించారు ఈ గ్రామోత్సవం సర్వేశ్వరి దేవి ఆల యం నుండి మొదలై పలగాడి వీధి మెయిన్ బజార్ మార్కెట్ వీధి పాత బస్టాం డ్ తాడిపత్రి రోడ్డు మీదుగా బ్రహ్మోత్సవాలను కొనసాగించారు అందులో భాగంగా అమ్మవారి వేషధారణలో కళాకారులు వేసే నృత్యాలు ప్రజలను ఎంతో ఆకట్టుకున్నాయి అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ జమ్మలమడుగు పట్టణ ప్రజలు సుభిక్షంగా ఉండాలని అమ్మవారికి ప్రతి సంవత్సరం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు అమ్మవారి కలశం గ్రామోత్సవంలో మున్సిపల్ చైర్ పర్సన్ శివమ్మ మాజీ అష్టకళాభివృద్ధి చైర్పర్సన్ విజయలక్ష్మి మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు అలాగే పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీసభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

## ఘనంగా స్నేహితుల దినోత్సవం



పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ స్నేహితుల దినోత్సవం సందర్భంగా పులివెందుల పట్టణంలో చిన్ననాటి స్నేహితులందరూ కలిసి స్నేహితుల దినో త్సవం ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం 1983 టెన్త్ క్లాస్ బ్యాచ్ 1వ తరగతి నుండి ఇంటర్ వరకు చదివినవారు అందరం కలిసి ఒక బ్యాచ్‌లో ఏర్పడి స్వచ్ఛంద కార్య క్రమాల్లో పాల్గొనడం జరుగుతున్నది. ఈ సందర్భంగా స్నేహితులు మాట్లా డుతూ ఆగస్టు 4వ తారీఖు స్నేహితుల దినోత్సవంగా జరుపుకోవడం మరువలేని రోజు అని మా స్నేహితుల మంద రము ఒకచోట కలవడం మరువలేని తీపి గుర్తుగా నిలుస్తుందని స్నేహితు లందరూ కలుసుకొని ఒకరి కొకరు అక్కున చేర్చుకొని స్నేహితుల దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించు కోవడం జరిగిందని తెలిపారు.

## చౌడేశ్వరి దేవికి పూజ నిర్వహించిన భూపేష్ రెడ్డి



జమ్మల్మడుగు,మేజర్ న్యూస్: చౌడమ్మ అమ్మవారి జన్మదిన వేడుకల సందర్భంగా వేపరాల గ్రామ చౌడేశ్వరి దేవి జన్మదిన కమిటీ ఆహ్వానం మేరకు జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ దేవగుడి భూపేష్ సుబ్బరామిరెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు నగళ్ల పాటి శ్రీనివాసులు, వేపరాల సర్పంచ్ పల్లా రంగ నాయకులు ప్రసాద్,ఉప సర్పంచ్ రామచంద్రుడు,మాజీ సర్పంచ్ కొండయ్య, పాములేటీ,కాటా బాలయ్య, సీతా రామయ్య,కృష్ణా రెడ్డి,రామయ్య, సుబ్బా రాయుడు, నరసింహా రెడ్డి, గని చంద్రారెడ్డి, శంకర్ పాల్గొన్నారు.

# ముగిసిన విరాటపర్వం పఠనం



పులివెందుల రూరల్ మేజర్ పులివెందుల పట్టణ పరిధిలో నడిబొడ్డున కొలువై ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం లో చివరి రోజు ఆదివారం విరాట పర్వం పఠనం కొనసాగుతున్నది గత నెల 6 విరాటపర్వం మొదలై నెలరోజులపాటు కొనసాగింది వర్షం కోసం ఈ పఠనం చేపట్టా రు. చివరి రోజు కె కె కొట్టా ల సర్పంచ్ శ్రీ రంగనాథ శేషయ్య వ్యాఖ్యా నం. పఠనం చే పట్టారు. ఈ కార్య క్ర మాన్ని గీతా మందిరం. ధర్మ ప్రచార స్థానిక ఆలయ కమిటీ తదితరులు నిర్వహణలో జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు వరదాచార్యులు సారెడ్డిచంద్రశేఖర్ రెడ్డి రాఘవరెడ్డి ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు పండితులకు సన్మానం చేసారు. అన్నదానం నిర్వహించారు

# కరుణించే దైవం వరుణుడు

తొండూరు మేజర్ న్యూస్ జీవరాశికి మీరు చేసేది భగవంతుడు ఒక్కడ్నే కరువు కాటకాలు సంభవిస్తే దేవుడికి మొరపెట్టుకుంటార్ను చెట్టుకు, పుట్టకో,రాయికో ముక్కుంటార్ను పూజలు చేస్తార్ను విరాటపర్వం చదువుతార్ను కష్టాల నుంచి విముక్తి ప్రసాదించమని భక్తిశ్రద్ధలతో ప్రార్థిస్తార్ను మన మొర ఆలకించేది, కరువు లేకుండా కరుణించేది వరుణడే ఈ లోకాన్ని సదా సంరక్షించేది వరుణ దేవుడి కరుణ అందరు పొందాల్ని పడమటి దిక్కుకు పాలిస్తూ తెల్లని,చల్లనివాడైన వరుణుడి ప్రస్తావన భారత, విష్ణు ధర్మోత్తర పురాణాల్లో కనిపిస్తుంద్ని ఈ జలాధి దేవత మనల్ని కరుణించాలంటే, నీళ్లను జాగ్రత్తగా వినియోగిస్తూ జల సంపదను వృద్ధి చేయాల్ని జలాన్ని పూజించాల్ని మేఘాలు వరుణుడి అధీనంలో ఉంటాయ్ని వరుణుడు వర్షాలు కురిపించడంలో సిద్ధహస్తుడే కానీ, నీళ్లను నిర్లక్ష్యం చేస్తే ఆగ్రహిస్తాడని గ్రహించాల్ని వరుణుడు శాంతస్వభావం గల దైవన్ని ఈ స్వామికి నక్షత్రాలు నేత్రాలని, వాటితో విశ్వాసాన్ని గమనిస్తూ ఎక్కడ కరువు సంభవించిన తక్షణం కరుణా చూపుతాడని పురాణ కథలు చెబుతున్నాయ్ని వరుణదేవుడు సముద్ర భూగర్భంలో విశ్వకర్మ నిర్మించిన మణిమాయ మందిరంలో కొలువుదీరి ఉంటాడ్ను ఓం జలబింబాయ విద్య హే నీల పురుషాయ,మనువు, వరుణుడి సంతానన్ని వరుణ దేవుడు చతుర్భుజాలతో దర్శనమిస్తాడ్ను భక్తితో ప్రార్థిస్తే ఇట్టే కరిగిపోయే దయ మూర్తి, ఆ స్వామి కరుణిస్తే అకాల వర్షాలు రావ్ను అతివృష్టి,అనావృష్టి ఉండవ్ను సకల సౌభాగ్యాలు చేకురుతాయి

# పలు సమస్యల పైన మంత్రికి వినతి పత్రం



సిద్ధవటం మేజర్ న్యూస్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి సిద్ధవటం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది మండల నాయకులు మాట్లాడుతూ సిద్ధవటం మండలంలో వెలసిన శ్రీ నిత్య పూజ స్వామి కు ప్రతి సోమవారము కడప బస్టాండ్ నుండి నిత్య పూజ స్వామి కోనకు బస్సు నడపవలని మరియు ఒంటిమిట్ట నుండి కడపకు విద్యార్థులు స్కూల్ అండ్ కాలేజీలకు వెళ్లే సమయానికి బస్సులు ఏర్పాటు చేయాలని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి మండల క్లస్టర్ ఇంచార్జ్ దశరథ రామానాయుడు , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, మల్లు సంజీవరెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి, కాడే శ్రీనివాసులు నాయుడు, ఎక్స్ జెడ్ పి టి సి, చలమయ్య యాదవ్, మాజీ సర్పంచ్ వెంకటసుబ్బారెడ్డి మాజీ ఎంపీపీ, నరసింహారెడ్డి, రాజేంద్రప్రసాద్ యాదవ్, బాల్ రెడ్డి, పిచ్చి రెడ్డి, శేఖర్ రెడ్డి డాక్టర్ వీరభద్రుడు, టిడిపి యువ నాయకులు, ప్రతాప్ నాయుడు, రాఖీ నాయుడు, లక్ష్మీనారాయణ నాయుడు, నాగం నరసింహారెడ్డి , హరి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధిష్టానం పిలుపే శిరోధార్యం



సీనియర్ నేత దాసరి రవి శంకర్ కడప ఏడురోడ్లు మేజర్ న్యూస్: కార్యకర్తలు, నాయకులు, వీర మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం తమ జనసేన పార్టీ అధ్య క్షుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అందరూ క్రియా శ్రీలక సభ్యత్వం తీసుకోవాలని పిలుపు ఇచ్చారని ఆ పార్టీ పులివెం దుల నియోజకవర్గ నాయకులు దాసరి రవిశంకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు రాష్ట్రవ్యాప్తంగా ఈ నమోదు కార్యక్రమం మహాయజ్ఞం లాగా సాగిందని చెప్పారు జన సైనికుల సంక్షేమమే ధ్యేయంగా చేపట్టిన ఈ కార్య క్రమం జన సేన బలోపేతానికి ఎంతో దోహదం చేస్తుందని చెప్పారు పార్టీ లో ఉన్న ప్రజల కోసమే అధిష్టానం ప్రారంభించారని తెలిపారు కాబట్టి నేడు సోమవారం 5 వ తేదీన ముగియనున్న ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం లో అందరూ పాల్గొనాలని కోరారు సాయంత్రం వరకు నమోదు ప్రక్రియ కొన సాగు తుందని చెప్పారు జనసైనికులు ప్రతి ఒక్కరూ ప్రాల్గొని జయప్రదం చేయాలని కోరారు

# కోడూరు నియోజకవర్గ బలిజ సేన కార్యదర్శిగా పసుపులేటి జయచంద్ర



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు నియోజకవర్గ బలిజసేన కార్యదర్శిగా నియ మించినట్లు ఆయన విలేకరులకు తెలిపారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ తనకు ఈ పదవికి సహరించిన వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్కాట్ ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి అనంత రాయలు, కోడూరు నియోజకవర్గ అధ్యక్షులు సుంకర రవి లకు ప్రత్యేకత కృతజ్ఞత లను తెలుపు తున్నామని ఈ పదవిని శక్తి వంచన లేకుండా అందరికీ అందు బాటులో ఉండి సేవలు అందిస్తా తనని పసుపులేటి జయచంద్ర అన్నారు. రానున్న రోజుల్లో ప్రజాసేవకు అంకితమై సేవను అందిస్తామన్నారు.

# సీఎం చంద్రబాబును కలిసిన ఎండీ మస్తాన్



బి. కొత్తకోట, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును బి.కొత్త కోట నగర పంచాయతీలోని టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి ఎండీ మస్తాన్ కలిశారు. మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వ హించిన ప్రజా దర్బార్ కార్య క్రమంలో సీఎం చంద్రబాబు నాయుడును ఆయన కలిసి తన వ్యక్తిగత సమస్యలను చెప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎండి మస్తాన్ మాట్లాడుతూ తాను పార్టీకి చేసిన సేవలను గుర్తించి తనకు పార్టీలో సముచిత స్థానాన్ని కల్పించాలని సీఎం చంద్రబాబు నాయుడును కోరినట్లు చెప్పారు. అలాగే తంబళ్లపల్లి నియోజకవర్గంలోని పలు విషయాలను సీఎంతో చర్చించినట్లు ఎండీ మస్తాన్ తెలిపారు.

# వేపరాలలో చౌడేశ్వరీదేవి జయంతి వేడుకలు



మైలవరం మేజర్ న్యూస్ మండల పరిధిలోని వేపరాల గ్రామంలో చౌడేశ్వరి దేవి జన్మదినం సందర్భంగా కమిటీ వారి పిలుపుమేరకు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలను జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ చదిపిరాళ్ళ భూపేష్ రెడ్డి పూజలు చేశారు. చౌడేశ్వరి దేవి అమ్మవారి చల్లని చూపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు,%చీణూ% కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆనందంగా గడిపిన బాల్య మిత్రులు



జమ్మలమడుగు మేజర్ న్యూస్ స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఆదివారం నాడు పల్లె ప్రాంతాల్లో, పట్టణ ప్రాంతాల్లో, దూర ప్రాంతాల్లో, వివిధ ప్రదేశాలలో స్థిరపడిన బాల్య మిత్రులు అందరూ ఒకే చోట చేరి ఆనందంగా గడిపారు. జమ్మలమడుగు పట్టణంలోని పిఆర్ హైస్కూల్లో చదువుకున్న స్నేహితులు ఆదివారం రోజు పట్టణంలో ఒక చోట కలిసి ఒకరికి ఒకరు స్నేహితుల దినోత్సవ శు భాకాంక్షలుతెలుపుకున్నారు. అలాగే తమ బాల్య మిత్రులంతా కలిసి ఏర్పాటు చేసుకున్న మన పి.ఆర్. హైస్కూల్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ద్వారా తమతో పాటు చదువుకున్న మిత్రులు ఎవరైనా ఇబ్బందుల్లో, కష్టాల్లో ఉంటే వారి కుటుంబాలకు మిత్రులంతా కలిసి తమ వంతుగా ఆర్థికంగా భరోసా కల్పిస్తున్నారు. ఆపద సమయాల్లో వారికి చేయూతగా నిలుస్తున్నారు. అంతేకాకుండా ఎవరైనా మిత్రులు చనిపోతే వారి కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి అందిస్తూ వారి కుటుంబీకులకు నగదు రుపేనా వస్తు రూపేనా సహాయం చేస్తూ ఆదుకుంటున్నారు. ఇదేవిధంగా ప్రతి ఒక్కరు కూడా తమ తోటి విద్యార్థులకు, తమ మిత్రులకు తమ చుట్టుపక్కల వారికి ఏదో ఒక అవసరం గానీ ఇబ్బందులలో గాని ఉంటే వారికి సహాయ సహకారాలు అందించాలని అదే మానవత్వం అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన పిఆర్ హైస్కూల్ సొసైటీ సభ్యులు మరియు బాల్యమిత్రులు పఠాన్ ఖాజా షరీఫ్ ఖాన్, శ్రీనివాసులు, కోవెలకుంట్ల ఖాజా మొహిద్దీన్, అనంతగిరి నరసింహులు, బేపారి మహమ్మద్ మజహర్ అలీ, మార్తల జయవర్ధన్ రెడ్డి, పిట్టా రాముడు, హరి తదితర బాల్యమిత్రులు దాదాపు 30 మంది పాల్గొని స్నేహితుల దినోత్సవాన్ని ఆనందంగా జరుపుకున్నారు.

# బీసీ భవనము సాధన కమిటీ సమావేశము



గోపవరం మేజర్ న్యూస్ 4వతేదీ ఆదివారము బద్వేల్ పట్టణంలో ఫూలే మండల్ బీసీ కమ్యూనిటీ భవన నిర్మాణ సాధన కొరకు కమిటీ అధ్యక్షులు రమణయ్య ఆధ్వర్యంలో స్థానిక సంఘమిత్ర కార్యాలయంలో సమావేశము జరిగింది. బద్వేలు నియోజకవర్గం టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు నీరుగుడ్డి బాలచెన్నయ్య,1వ వార్డు టిడిపి ఇన్చార్జి సింగరయ్య యాదవ్ ,మాజీ సర్పంచ్ లు,కౌన్సిలర్లు ఉంటా.నరసింహులు,మిత్తికాయల.రమణ, సుబ్బరాయుడు వివిధ కుల సంఘాలనాయకులూ, పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెట్టి బోయిన సింగరయ్యయాదవ్ మాట్లాడుతూ జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న బీసీ కులాలు సమావేశాలు ఏర్పాటు చేసుకొనుటకు గాని చిన్న చిన్న కార్యక్రమాలు జరుపుకొనుటకు గాని నియోజకవర్గ స్థాయిలో బద్వేలు పట్టణంలో బీసీ భవనము ప్రభుత్వాలు నేటికీ నిర్మించకపోవడం చాలా శోచనీయం.బి.సిల అభివృద్ధి సంక్షేమానికి కట్టుబడి ఉన్న తెలుగుదేశం ప్రభు త్వం పాలన రావడం బీ.సీ ల అందరి అదృష్టంగా భావిస్తున్నాము. ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రియతమ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని అన్ని జిల్లాకేంద్రాలలో మరియు అన్ని నియోజకవర్గాలలో బీసీ భవనాలు నిర్మిస్తామని చెప్పడం జరిగింది. తప్పకుండా తెలుగుదేశం ప్రభుత్వం బద్వేలు పట్టణంలో బద్వేలు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కె. విజయమ్మ మరియు కడప జిల్లా టిడిపి యువ నాయకులు బద్వేల్ నియోజకవర్గం సమన్వయకర్త కె. రితీష్ రెడ్డి ఆశీస్సులతో బద్వేల్ పట్టణంలో బీసీ భవన నిర్మాణం జరుగుతుందని నమ్మకాన్ని వెలిబుచ్చారు. బాల చెన్నయ్య,కత్తి.బ్రహ్మయ్య లు మాట్లాడుతూ గత వైఎస్ఆర్ ప్రభుత్వం కాలంలో బద్వేలు స్థానిక ప్రజాప్రతి నిధుల చుట్టూ తిరిగి అనేకసార్లు బీసీ భవన నిర్మాణానికి స్థల సేకరణ చేయించవలసినదిగా వినతి పత్రాలు అందజేసిన ఎటువంటి ప్రయోజనం లేదని, 2016 వ సంవత్సరం ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం బీ.సీ మంత్రి కొల్లు రవీంద్ర రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో నియోజకవర్గాలలో ఒక ఎకరం అనువైన ప్రభుత్వ స్థలంలో బీ.సీ భవన నిర్మాణాలు చేపట్టాలని ఆదేశా లు జారీ చేసినప్పటికీఅధికారుల నిర్లక్ష్యం కారణంగా బీసీ భవన నిర్మాణాలు జరగలేదని, బీ.సీ ల ప్రభుత్వముగా పేరుగాంచిన తెలుగుదేశం ప్రభుత్వం తప్పకుండా బద్వేల్ పట్టణంలో బీ.సీ భవనానికి అనువైన ఒక ఎకరం స్థలం కేటాయించి భవన నిర్మాణం చేస్తారని నమ్మకాన్ని వెలిబుచ్చారు. అనంతరం భావన సాధన సమితి ప్రధాన కార్యధర్శి కార్యాచరణ తెలుపుతూ 6మండలాల లో సభ్యత్వ నమోదు, బ్యాంక్ సంయుక్త అకౌంట్,సంస్థ రిజిస్ట్రేషన్ లతో బాటుగా ఈ మాసము 7వతేదీన జాతీయ బి.సి.రిజర్వేషన్లపై కమీషన్ , మండల్ కమీషన్ చైర్మన్ బి.పి.మండల్ జయంతి నిర్వహణతో బిసిభవన సాధన కార్యాచరణను ఉధృతం చేయాలని నిర్ణయించారు. బి.సి గురుమూర్తి, అధ్యాపకులు నీరు సంటెయ్య యాదవ్, ప్రిన్సిపాల్ హనుమంత రాజు,చలపతి మరియు కొలవలి వేణు గోపాల్, శ్రీనివాసులు, సుబ్రమణ్యం, యాదవ్, వర్కింగ్ అధ్యక్షులు రమణ యాదవ్, బాలరాజు, యస్.యన్ సుబ్బ రాయు డు, కె.శింగరయ్య, రంగయ్య, వెంకటరమణ, టి.రామసుబ్బయ్య యాదవ్ బద్వేలు బాలయ్య, మధు పాల్గొన్నారు.

# వైభవంగా చౌడేశ్వరి దేవి జయంతి

**అమ్మవారికి విశేష పూజలు - కుంకుమార్చన చేసిన మహిళలు**

**పులకించిన ఎర్రముక్కపల్లె - వేలాది మందికి అన్న ప్రసాద వితరణ**



కడప ఐటిఐ సర్కిల్, మేజర్ న్యూస్ : కడప నగరంలో ఎర్రముక్కపల్లె నందు వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి జయంతిని పురస్కరించుకొని జగజ్జననీ,ఆదిపరాశక్తి, తొగటవీర క్షత్రియుల ఆరాధ్యకుల దేవత శ్రీ చౌడేశ్వరి దేవి జయంతి వేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. చౌడేశ్వరి దేవి జన్మదిన సందర్భంగా అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. వేకువ జాము నుంచే అర్చకులు అమ్మవారికి అభిషేకాలు, విశేష పూజాదికాలు నిర్వహించారు. విశేష ద్రవ్య సహిత పంచామృతములతో అభిషేకాలు అమ్మవారికి నిర్వహించారు. వేలాది మంది భక్తులు చౌడేశ్వరి దేవి మాతను దర్శించుకున్నారు. శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ అధ్యక్షులు కళ్యా సుధాకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అత్యంత భక్తిశ్రద్ధలతో చౌడేశ్వరి దేవి అమ్మవారిని ప్రార్థించాలని పిలుపునిచ్చారు. సృష్టి స్వరూపిణి అయిన శ్రీ చౌడేశ్వరీ దేవి మాతను ఆరాధించడంతోనే సర్వ దోషాలు పోయి సుఖ శాంతులు నెలకొంటాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వేలాదిమంది ప్రజలకు అన్నదాన ప్రసాదం వితరణ చేశారు. శ్రీ చౌడేశ్వరి దేవి దేవస్థానం ఉపాధ్యక్షులు కొరముట్ల సుబ్బరాయుడు, రెబ్బ హరిబాబు, కోశాధికారి ఇడెం మల్లికార్జున, ఆలయ కమిటీ సభ్యులు మోతుకూరి సుబ్బరాయుడు, మోతుకూరి గురవయ్య, టేకూరి సుదర్శన్, టేకూరి పుష్పాంగద, కలికిరి వెంకటసుబ్బయ్య, వెలిగండ్ల సుబ్బరాయుడు, నల్లమారు రామకృష్ణ, కాల్వ గంగాధర్, కొరకుటి వీర నరసింహులు, గోవిందు వెంకటరమణ, కంచన రవి , వెలిగండ్ల సుబ్బయ్య, ఆలయ మహిళా సేవకులు కాల్వ గౌరీ, టేకూరి వేదవతి, తొగటవీర క్షత్రియ సంక్షేమ సంఘం కడప నగర శాఖ కార్యవర్గ సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు, కడప నగర ప్రజలు ఎర్రముక్కపల్లి ప్రజలు, పాల్గొన్నారు,భజన బృందం, దేవస్థాన కమిటీ సభ్యులు శ్రీ చౌడేశ్వరి దేవి జయంతి వేడుకల విజయవంతానికి కృషి చేశారు.

# మాదకద్రవ్యాలు నిర్మూలనపై పోస్టర్ల ఆవిష్కరణ

**ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి**




ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ మాదకద్రవ్యాలు, డ్రగ్స్ రహిత సమాజం కోసం అందరం పాటు పడదామని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం కడప జిల్లా టీఎన్ఎస్ఎఫ్ ముద్రించిన ఓ విద్యార్థి, యువత డ్రగ్స్ రహిత సమాజం కోసం పాటు పడదాం అనే పోస్టర్ ను నియోజకవర్గ పరిధిలోని కామనూరులో ఆయన, తెదేపా రాష్ట్ర కార్యదర్శి కొండారెడ్డితో కలిసి టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్, ఉపాధ్యక్షులు చేతన్ కుమార్ రెడ్డి, ప్రొద్దుటూరు టిఎన్ఎస్ఎఫ్ ఇంచార్జ్ రాజేష్, డాక్టర్ జీ.వర కుమార్, మురళి తదితరులు ఆవిష్కరించారు. డగ్స్ రహిత సమాజాన్ని నిర్మించుకోవడంలో విద్యార్థి, యువత భాగస్వామ్యం కావాలని తెలుగుదేశం పార్టీ అనుబంధ విద్యార్థి విభాగం టిఎన్ఎస్ఎఫ్ చైతన్యం చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి కొనియాడారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థి యువతను డ్రగ్స్ మత్తు పదార్థాలు వంటి చెడు వ్యసనాల నుండి మంచి సన్మార్గం వైపు నడపడం కోసం టిఎన్ఎస్ఎఫ్ అవగాహన కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తామని తెలిపారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం తమ బాధ్యత అన్నారు.

# గండి వీరాంజనేయ స్వామి వారికి శ్రావణ శోభ

మొదటిపేజీ తరువాయి

లంకకు వెళ్లే సమయంలో హనుమంతుడి తండ్రి అయిన వాయుదేవుడు ఇచ్చట తపోనిష్టుడై ఉండేవారని చరిత్ర ద్వారా తెలుస్తోంది. శ్రీరామచంద్రుడు కొన్నాళ్లపాటు ఇక్కడ నివసించినట్లు పురాణాలు చెబుతున్నాయి. తిరుగు ప్రయాణంలో రావణుడిని సంహరించి వచ్చినపుడు ఇదే మార్గంలో రావాలని వాయుదేవుడు శ్రీరాముడిని అభ్యర్థించినట్లు కథ ఒకటి వాడుకలో ఉంది. వాయుదేవుడి కోరిక మేరకు సింహళ యాత్ర విజయవంతంగా ముగించుకొని తిరిగి వస్తున్నప్పుడు సైన్యముతో ఇక్కడ బస చేసినట్లు చరిత్ర చెబుతోంది. వాయుదేవుడు శ్రీరామునికి స్వాగతం ఇచ్చేందుకు రెండు కొండలకు అడ్డంగా ఒక బంగారు తోరణం ఏర్పాటు చేసినట్లు పురాణాల ద్వారా తెలుస్తోంది. శ్రీరామచంద్రుడు అక్కడ ఒక శిలపై తన పంటికోపుతో ఆంజనేయుడి రూపం చిత్రించినట్లు తెలుస్తోంది ఈ విగ్రహాన్ని వ్యాస మహర్షి ప్రతిష్టించినట్లు పురాణము ద్వారా తెలుస్తోంది. ఈ స్థలంలోనే ఆలయాన్ని నిర్మించినట్లు తెలుస్తోంది. దేవత అనుగ్రహం కలవారికి అవసన కాలంలో ఇచ్చట బంగారు తోరణం నేటికీ కనిపిస్తుందని ప్రతీతి. అప్పటి జిల్లా కలెక్టర్ థామస్ మన్రో కడపటి ప్రయాణంలో గండి ద్వారా వెళ్ళినప్పుడు బంగారు తోరణం కనిపించినట్లు చరిత్ర చెబుతోంది పాపాగ్ని నదిలో స్నానమాచరించడం వల్ల సకల దోషాలు తొలగుతాయని భక్తుల నమ్మకం.

### అసంపూర్తిగా ఆలయ నిర్మాణం

ఆలయ నిర్మాణం ఇంకా అసంపూర్తిగా ఉంది.టిడిపి కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో అంచలంచలుగా అభివృద్ధి చెందింది. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గండి క్షేత్రంలో భక్తులకు మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో మొత్తం రూ. 20 కోట్ల వ్యయంతో ఆలయం అభివృద్ధికి అప్పటి ముఖ్యమంత్రి జగన్ సంకల్పించారు. అభివృద్ధితోపాటు పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అప్పటి సీఎం జగన్ సంకల్పించారు. ఆలయ పునరుద్ధరణ పనుల నిమిత్తం 2021 అక్టోబర్ నెలలో గుడి తలుపులు మూసేసారు. ప్రత్యామ్నాయంగా భక్తులు వీరాంజనేయ స్వామి వారిని దర్శించేందుకు ఆలయ ఆవరణంలోనే మరో ప్రదేశంలో టేకు చెక్కతో తయారుచేసిన స్వామి ప్రతిమను నెలకొల్పారు.



మూడేళ్లు గడుస్తున్నా ఆలయం అసంపూర్తిగా ఉంది. ఈ ఏడాది శ్రావణ మాసోత్సవాల నాటికి ఆలయ నిర్మాణం పూర్తవుతుందని అటు అధికారులు ఇటు భక్తులు అంచనా వేశారు. కానీ అది సాధ్యపడలేదు. పూర్తిస్థాయి నిర్మాణం నోచుకోవాలంటే ఇంకా ఏడాది సమయం పట్టే అవకాశం ఉన్నట్లు పలువురు సూచనప్రాయంగా అభిప్రాయపడుతున్నారు. ఈనెల ఐదవ తేదీ నుంచి శ్రావణమాసం ప్రారంభం కానుంది. ఇదే నెల పదవ తేదీనతొలి శనివారం రానుంది. ఈ మహోత్సవాలుకు సంబంధించి గోడ పత్రాలను కూడా అధికారులు విడుదల చేశారు. కానీ మునుపటి వీరాంజనేయ స్వామి వారికి అభిషేకాలు, ఆకు పూజలు నిర్వహించనున్నారు. గత ప్రభుత్వం లో ఆలయానికి సంబంధించిన పనులు అధికారుల అలసత్వమో నిర్లక్ష్యమో కానీ అసంపూర్తిగా ఉండడం పట్ల భక్తులు నిరుత్సాహానికి గురవుతున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు అధికార బాధ్యతలు చేపట్టారు. వీలైనంత త్వరలో వీరాంజనేయ స్వామి ఆలయ నిర్మాణం పూర్తి చేయాల్సిన బాధ్యత ఎన్డీఏ ప్రభుత్వం పై ఉంది. ఆ దిశగా అధికార పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని భక్తులు కోరుతున్నారు.

# ఘనంగా చౌడేశ్వరి దేవి జయంతి ఉత్సవాలు

రామాపురం మేజర్ న్యూస్: మండలంలోని సుద్దమల్ల పంచాయతీ ఓబుల్ రెడ్డి గారి పల్లెలో ఆదివారం చౌడేశ్వరి దేవి జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. అమ్మవారికి ఆలయంలో ఉదయం సుప్రభాత సేవ. స్వస్తి వాచకం. మహావిష్ణు పూజ. పంచామృత అభిషేకం. తొగట వీర క్షత్రియులు ఆలయ ధర్మకర్తలు గ్రామస్తులు పాల్గొని ఉత్సవాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి మూలవిరాట్లా ఉత్సవాలకు పట్టు చీరలతో అలంకరించి బంగారు నగలు ఆమెకు అలంకరించారు. పూలమాలవేసి అలంకరించారు. అనంతరం వచ్చిన భక్తులకు మహిళలకు మంగళ హారతులు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం భజనలు గ్రామోత్సవము అమ్మవారికి నిర్వహించారు.

# 30 సంవత్సరాల పోరాట ఫలితమే సుప్రీంకోర్టు తీర్పు

**ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ**




కమలాపురం మేజర్‌న్యూస్: 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగలు చేపట్టిన ఉద్యమాల ఫలితమే ఇప్పుడు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అని వీహెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఆనం చిన్న సుబ్బయ్య తెలిపారు ఆదివారం అమలాపురంలో ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ అవసరమేని సుప్రీంకోర్టు తీర్పుతో ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంఎస్పి నియోజకవర్గ ఇన్చార్జ్ నరసింహ మాదిగ అధ్యక్షతన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో అన్ని రకాల కులాల వారికి న్యాయం జరిగే విధంగా ఎస్సీ వర్గీకరణ పేరుతో ఉద్యమం చేపట్టడం ఆ ఉద్యోగం సుదీర్ఘకాలం నడవడం అనేది గొప్ప విషయం అన్నారు ఎస్సీ వర్గీకరణ కోసమే కాదు దివ్యాంగులు వృద్ధులు పింఛన్ల పంపిణీ కోసం కూడా మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో గొప్ప ఉద్యమం నడిచిందన్నారు ఆ ఉద్యమ ఫలితమే నేడు దివ్యాంగులకు 6000 పింఛన్ ఇవ్వడానికి కారణమైందన్నారు ఈ కార్యక్రమానికి మాతయ్య మానికింది వెంకటేష్ సంజీవ్ జయచంద్ర జిల్లా నాయకత్వం ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వెంకటేష్ మాదిగ కమలాపురం నియోజకవర్గ ఇన్చార్జి ఎంఆర్పిఎస్ జయప్రసాద్‌మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# దంపతులపై దాడి : కేసు నమోదు

నిమ్మనపల్లె మేజర్ న్యూస్: దంపతులపై దాడికి పాల్పడ్డ వారిపై కేసు నమోదు చేసినట్లు నిమ్మనపల్లె ఎస్ఐ లోకేష్ రెడ్డి తెలిపారు. తవలం గ్రామానికి చెందిన ఎల్లారెడ్డి, అన్నపూర్ణ భూమిని నల్లవారిపల్లికి చెందిన రమేశ్ బాబు కబ్జాచేసి ఆక్రమించుకున్నట్లు చెప్పారు. మదనపల్లె ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. భూమిని సర్వే చేయడానికి సర్వేయర్ రాగా. రమేష్ బాబు అతని వర్గీయులు దంపతులపై కర్రతో దాడి చేశారని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేశామన్నారు.

# చేనేత రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన కులస్తులపై వుంది



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్:చేనేత రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన కులస్తులపై వున్నదని అఖిల భారత పద్మశాలీయ సంఘం ఉపాధ్యక్షుడు వద్ది నరసింహులు తెలిపారు. స్థానిక రామేశ్వరంలోని భద్రావతి భావన్నారాయణ స్వామి ఆలయంలో ఆదివారం కడప జిల్లా పద్మశాలీయ సంఘం ఆధ్వర్యంలో చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేతల సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు. చేనేత రంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కడప జిల్లా పద్మశాలీయ సంఘం అధ్యక్షప్రధాన కార్యదర్శులు చెన్నా వెంకట కృష్ణయ్య, వెంకట నరసింహామూర్తి మాట్లాడుతూ పద్మశాలీయ సంఘం ఆధ్వర్యంలో చేనేతల సంక్షేమానికి తమవంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. చేనేతల సమస్యలను పరిష్కరానికి, ప్రభుత్వం నుంచి చేనేతలకు అందాల్సిన లబ్ది కోసం కృషి చేస్తామన్నారు. జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన 60 సంవత్సరాలు పైబడి ఇంకా చేనేత వృత్తి కొనసాగిస్తున్న 10 మంది దంపతులను సత్కరించారు. కార్యక్రమంలో రామేశ్వరం పద్మశాలీయ బహుత్తమ సంఘం అధ్యక్షుడు మేరువ పెంచలయ్య, అఖిల భారత పద్మశాలి సంఘం సభ్యులు నందం లక్ష్మణకుమార్, చెన్నాచంద్రబాబు, పద్మశాలి కార్పోరేషన్ మాజీ చైర్మన్ జింకా విజయలక్ష్మి, కడప జిల్లా పద్మశాలీయ సంఘం మహిళా అధ్యక్షురాలు గునిశెట్టి సునందన రాజశేఖర్, జిల్లా డాక్టర్స్ విభాగం అధ్యక్షుడు తనికంటి మునిరాంప్రసాద్, సంఘం జిల్లా కోశాధికారి భోగా ఆనంద్, పట్టణాధ్యక్షుడు అగ్గారపు శ్రీనివాసులు, వద్దిబా లుడు, జానకిరామయ్య, సింగరయ్య. మునిస్వామి, సదానంద, పద్మశాలీయ ప్రముఖులు పాల్గొన్నారు.

# పుట్టగొడుగులతో ఆరోగ్యానికి పలు ప్రయోజనాలు



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ ప్రతి సీజన్లలో ఏదో ఒక ప్రత్యేకత ఉంటుంది. ఆ సీజన్లలో వచ్చే కూరగాయలు,పండ్లు జనాలు తినడం వల్ల అనారోగ్యా నికి గురి కాకుండా కాపాడుకోవచ్చని నమ్ముతుంటారు. అయితే ఎండకాలం రాగానే మామిడి పండ్లు మార్కెట్‌లో విరివిగా దొరుకుతాయి. వాట ిని తినడం వల్ల లాభాలు, నష్టాలు ఉన్నప్పటికీ చిన్నా పెద్ద ఇష్టంగా తింటుం టారు. అలాగే వర్షాకాలం వచ్చిందంటే చాలు మార్కెట్లో,గ్రామీణ ప్రాంతాల్లో పుట్టగొడుగులు అధికంగా కనిపిస్తుంటాయి. ఇవి ఎక్కువగా పొలాల దగ్గర ఉండే పుట్టలపై ఉంటాయి. గొడుగు ఆకారంలో ఉండటంతో.. వీటికి ఆ పేరు వచ్చినట్లు తెలుస్తోంది. దసరా పండుగ సమయాల్లో వచ్చే పుట్టగొడుగులు చాలా రుచికరంగా ఉంటాయి. ఈ కూరలో మాంసాహారంతో సమానంగా టేస్ట్‌ను కలిగి ఉండటంతో అందరూ ఎంతో ఇష్టంగా తింటుంటారు. కొందరికి మాంసా హారం కంటే ఇవి అంటేనే ఎక్కువగా ఇష్టం ఉంటుందనడంలో అతిశయోక్తి లేదు. వెరైటీస్ చేసుకుని కుటుంబమంతా ఆరగిస్తుంటార్ను అయితే పుట్టగొడుగులను తినడం వల్ల ఆరోగ్యానికి బోలెడు ప్రయోజనాలు కలుగుతా యని నిపుణులు సలహా ఇస్తున్నారు. వీటిల్లో ఉండే విటమిన్లు, ప్రోటీన్లు, డైటరీ ఫైబర్, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండి పోషకాలను అందించడంతో పాటు అనారోగ్య సమస్యలను తరిమికొడ తాయి. వీటిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల మెదడు ఆరోగ్యానికి మేలు చేకూరుతుంది. బలహీనత, బలహీన జ్ఞాపకశక్తి వంటివి తగ్గడంతో పాటుగా శరీరానికి లాభాలను కలిగిస్తాయి. పుట్టగొడుగులు న్యూరోట్రాన్స్మిటర్ ఉత్పత్తికి సహాయపడతాయి. అంతేకాకుండా అల్జీమర్స్, మానసిక రుగ్మతల నుంచి కాపాడుతుంది. వీటిల్లో ఉండే లినోలిక్ యాసిడ్ యాంటీ కార్సినోజెనిక్ కాంపౌండర్‌గా పని చేసి హానికరమైన ప్రభావాన్ని తగ్గిస్తాయి. రొమ్ము క్యాన్సర్‌తో బాధపడేవారు పుట్టగొడుగులను తినడం మంచిది. ఇటీవల చాలా మంది వయస్సుతో సంబంధం లేకుండా చిన్న ఏజ్‌లోనే ముడతలు మచ్చలతో బాధపడుతున్నారు. దీంతో ఎన్ని చిట్కాలు పాటించినప్పటికీ సమస్య తగ్గడం లేదు. అలాంటి వారికి పుట్టగొడుగులు మంచి ఎంపిక అని చెప్పవచ్చును. వీటి వల్ల ముడతలు తగ్గడంతో పాటు వృద్ధాప్యం తగ్గించడంలో సహాయపడుతాయి. పుట్టగొడుగుల్లో ఉండే కాపర్ ఎర్రరక్తకణాల ఉత్పత్తికి తోడ్పడుతుంది. అలాగే బరువు తగ్గాలనుకునే వారు వీటిని ఆహారంలో చేర్చుకోవడం మంచి పరిష్కార మార్గం అని చెప్పవచ్చు. పుట్టగొడుగులు తినడంతో శరీరంలో కొవ్వు కరిగి ప్రోటీన్లు జీర్ణమవడానికి సహాయపడతాయి. దీంతో ఈజీగా బరువు తగ్గే అవకాశం ఉంది. ఇవి ఎలాంటి కెమికల్స్ వాడకుండా పండిస్తారు కాబట్టి వీటిలో 80 నుంచి 90 శాతం వరకు నీటి శాతం ఉంటుంది. శరీరానికి నీటి శాతం ఎంత ఎక్కువగా అందితే అంత మంచిదని నిపుణులు చెబుతున్నారు. పుట్టగొడుగుల్లో ఉండే విటమిన్ బి కాంప్లెక్స్ విటమిన్ సి,రైబో ఫ్లేవిన్,నియాసిన్లు శరీరానికి చాలా అవసరం. ఇవన్నీ పుట్టగొడుగుల్లో కలిగి ఉంటాయి కాబట్టి తినడం వల్ల ప్రయోజనాలు పొందుతారు.

# నూతన ఆర్టీసీ బస్సుల ప్రారంభ కార్యక్రమంలో భూపేష్ రెడ్డి



జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్ : ఆదివారం కడప ఆర్టీసీ డిపో నందు నూతన ఆర్టీసీ బస్సుల ప్రారంభోత్సవ కార్య క్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారితో కలిసి జమ్మలమడుగు ఆర్టీసీ డిపో బస్సులను ప్రారం భించిన జమ్మలమడుగు నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామి రెడ్డి ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి కడప రీజనల్ మేనేజర్ గోపాల్ రెడ్డి, జమ్మల మడుగు డిపో మేనేజర్ ప్రవీణ్ , అసిస్టెంట్ మేనేజర్ పెద్ది రాజు పుష్పగుచ్ఛం ఇచ్చి ఆహ్వానించారు. కార్యక్రమంలో కడప పార్లమెంటు అధ్యక్షులు రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డి, కడప శాసనసభ్యురాలు రెడ్డప్ప గారి మాధవి రెడ్డి, ఎన్‌డిఏ కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కార్మిక సంక్షేమ బోర్డు పునరుద్ధరించండి

## రవాణాశాఖ మంత్రి, ఎమ్మెల్యేకు వినతిపత్రం



వేంపల్లె మేజర్ న్యూస్: భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన సంక్షేమ బోర్డును పునరుద్ధరిం చాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బల్లారపు రామాంజనేయులు, ఉపాధ్యక్షుడు చల్లా బాలాజీ లు కోరారు. ఆదివారం ఆ సంఘం సభ్యులతో కలిసి రాష్ట్ర రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి లకు వినతిపత్రం అందజేశారు. బోర్డుకు సంబంధించి కార్మిక గుర్తింపు కార్డులు, దారిమళ్లిన నిధులు, పెండింగ్ క్లయిమ్స్ తదితర సమస్యల పరిష్కారం కోసం గత ఐదేళ్లుగా పోరాట ఉద్యమాలు చేసినప్పటికీ అప్పటి ప్రభుత్వం స్పందించలేదన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల ముందు టిడిపి కూటమి ప్రభుత్వం వచ్చాక భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఏర్పాటైన బోర్డును పునరుద్ధరిస్తామని మేనిఫెస్టోలో సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ లు హామీ ఇచ్చారన్నారు. ఈ విషయాన్ని వారి దృష్టికి తీసుకెళ్లి తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విన్నవించారన్నారు. స్పందించిన వారు వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, బుజ్జి, కిట్టయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కరోజులో మరమ్మతులు చేయించిన అధికారులు

## సూర్య పేపర్ కథనానికి స్పందన



ఈనెల మూడవ తేదీన రోడ్డుపై గుంతలు ఆదమరిస్తే అంతే శనివారం సూర్య పేపర్ దినపత్రికలో జిల్లా ఎడిషన్ లో వెలబడిన కథనానికి స్పందించిన అధికారులు ఆదివారం ఉదయం తాడిపత్రి ప్రధాన రహదారి లో తలమంచి పట్నం గ్రామం వద్ద మొరం పోయించారు. గత కొన్ని రోజుల నుండి వర్షం రాకతో గుంతలు ఏర్పడి ప్రయాణికులకు చాలా నరకప్రాయంగా ఉండేది. ప్రధానమైన ఈరోడ్డు రహదారి సమస్య పరిష్కారానికి పైనుంచి దేవుడు దిగి రావాలి ఏమో అంటూ కలత చెందేవారు. ఏదేమైనప్పటికీ ఈ ప్రధాన సమస్యలు వెలుగులోకి తెచ్చిన సూర్య దినపత్రికకు బాటసారిల కృతజ్ఞతలు చెప్పారు.

# చెత్త బుట్టలు పంపిణీ



వీరబల్లి, మేజర్ న్యూస్: మండలంలోని మట్లి గ్రామ పంచా యతీలో తొగటపల్లె ప్రజలకు ఆదివారం చెత్తబుట్టలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో రామచంద్రా రెడ్డి ఆ పంచాయతీ సర్పంచ్ సోమారపు నాగార్జునా చారి కలిసి ప్రజలకు అందజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ తడి చెత్త పొడి చెత్త లకు వేరు వేరు బుట్టలను ఇచ్చారు. ఇచ్చిన బుట్టలలో చెత్త లను నిలువ చేయాలన్నారు అలాగే నిలువ ఉంచిన ఈ చెత్తను ప్రభుత్వం ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ కు తరలించడం జరుగుతుందన్నారు అక్కడ తడి చెత్తను పొడి చెత్తను వేరు చేసి వానపాముల ద్వారా ఎరువులను తయారు చేయడం జరుగుతుందన్నారు. పనితీరు ఆగిపోయిన డంపింగ్ యార్డ్ ను తిరిగి మరమ్మతులు చేపట్టి పనితీరు లకు తేవడం జరిగిందన్నారు. కాబట్టి ప్రజలు ఎవరు తమ ఇండ్ల దగ్గర పరిసరాల ప్రాంతాలలో ఉన్న పోగుచేసి ఇచ్చిన బుట్టలో ఉంచాలన్నారు దీంతో గ్రామంలో పరిశుభ్రంగా ఉంచడమే కాకుండా వృధా చెత్తను సంపదగా తయా రు చేయడం మంచిది అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వం ప్రసాద్ గ్రీన్‌అంబాసిడర్స్ గ్రామ పెద్దలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మానవ హక్కులపై అవగాహన సదస్సు



మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణంలోని ఎన్జీవో హాలులో ఆదివారం లోకసమస్త హ్యూమన్ రైట్స్ ప్రొడక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇంటర్నేషనల్ లిబరేషన్ సంస్థ ఆధ్వర్యంలో మానవ హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంస్థ ఫౌండర్ నేషనల్ చైర్మన్ జి.పి.నరసింహులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కుల గురించి వివరించడం జరిగింది.సమాజంలో ప్రతి పౌరుడు ప్రాథమిక హక్కులపై అవగాహన కలిగి ఉండాలని తెలియజేయడం జరిగింది.అనంతరం సంస్థ విధి విధానాలను సభ్యులకు వివరించి,సభ్యులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయడం జరిగింది.సమాజంలో ఎక్కడైనా మానవ హక్కుల ఉల్లంఘన జరగకుండా ఎవరి వంతు వారు కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో లోకాసమస్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైస్ చైర్మన్ పి.వీరయ్య యాదవ్,జనరల్ సెక్రెటరీ పి.శంకర్, కోఆర్డినేటర్ యు.రఘురాములు,మహిళా విభాగ వైస్ చైర్మన్ ఎ.లక్ష్మి భవాని,జిల్లా లీగల్ అడ్వైజర్స్ అడ్వకేట్ యం.చెన్న కృష్ణ,ఎ.రెడ్డి సాయి గీత,వై.దీపా,రాయలసీమ జిల్లాల చైర్మన్ కుమార్,జిల్లా మండల స్థాయి సభ్యులు కె.మధు,ఎం.శ్రీను వాసులు,డి.నారాయణ,ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో 15 గొర్రెలు మృతి



పెండ్లిమర్రి మేజర్ న్యూస్: వైయస్సార్ జిల్లా పెండ్లిమర్రి మండలం తుమ్మలూరు పంచాయతీ గోపరాజుపల్లి లో ఉండే పంగాభైరేష్ 5 గొర్రెలు పంగా ఈశ్వరయ్య 5 గొర్రెలు పంగా గణేష్ 5 గొర్రెలు శనివారం రాత్రి గొర్రెల మందం పై కుక్కలు దాడి చేసి 15 గొర్రెలను చంపి వేయడం జరిగింది వాటి విలువ దాదాపు 1.5 లక్షల రూపాయలుగా ఉంటుంది మాకు ఒక సంవత్సరం ఆదాయం పోయిందని మాకు గొర్రెల పెంపకమే జీవనాధారం అని మా కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వానికి మరియు ప్రజా ప్రతినిధులకు వేడుకుంటూ విన్నపం తెలియజేశారు.

# ఆర్కేవ్యాలీలో పైతాన్ వర్క్ షాప్



వేంపల్లె మేజర్ న్యూస్: ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలో పైతాన్ ఫుల్ స్టాక్ డెవలప్‌మెంట్ వర్క్ షాప్ నిర్వహించినట్లు డైరెక్టర్ కుమారస్వామి గుప్తా తెలిపారు. ఆదివారం ట్రిపుల్ ఐటీ సిఎస్ఇ విభాగంలో రిసోర్స్ పర్సన్ సంతోష్ ఉద్యోగ ఎంపికకు అవసరమైన నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చి, విధ్యార్థులకు అవగాహన కల్పించారు. ఇంటర్వ్యూ లకు హాజరై విధ్యార్థులకు పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి డాక్టర్ రవికుమార్, అకాడమిక్ డీన్ రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

## పాలస్తీనా ప్రజల పైన ఇజ్రాయిల్ అరాచకా దాడులను ఖండించండి



గోపవరం సూర్య మేజర్ న్యూస్ బద్వేల్ స్థానిక ఆవాజ్ కార్యాలయంలో ఆవాజ్ కమిటీ జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం పి,చాంద్ బాషా అధ్యక్షతన జరిగింది,ఈ సందర్భంగా ఆవాజ్ జిల్లా అధ్యక్షులు పి,చాంద్ భాషా మాట్లాడుతూ,అనేక సంవత్సరాలుగా, ఇజ్రాయిల్ పాలస్తీనా ప్రజల పై ఏకపక్షంగా చిన్నారులు,మహిళలు ,వృద్ధులు పాఠశాలలు,వైద్యశాల లు,ప్రార్థన మందిరాలుపైన ఇజ్రాయిల్ సైన్యం బాంబుల వర్షం కురిపిస్తూ, అక్కడి ప్రజల ప్రాణాలను, హరిస్తున్నానారు, ఇజ్రాయిల్ యొక్కయుద్ధ ఉన్మాదం, సామూహిక దాడికి మద్దతు ఇవ్వడం చాలా బాధాకరం అన్నారు. ఈనెల 11వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు కడప పట్టణం నందు యు టి ఎఫ్ కార్యాలయం నందు ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహిస్తారు, ఈ సదస్సుని అన్ని ప్రజా సంఘాల నాయకులు,అన్ని రాజకీయ పార్టీల నాయకులు, లౌకికవాదులు, కళాకారులు, అభ్యుదయవాదులు, ప్రతి ఒక్కరూ పాల్గొని సదస్సుని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్,అబ్దుల్ సత్తార్, ఎస్,షరీఫ్, ఎస్,ఖాదర్ బాషా, ఎస్, మస్తాన్, ఆవాజ్ నాయకులు జహంగీర్ భాష,కేబి రసూల్, ఖజా గౌస్,మొహమ్మద్ అలీ,మస్తాన్, మహమ్మద్, షబ్బీర్,నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగలకట్ట చౌడేశ్వరి దేవి జయంతి వేడుకలు



జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్: జమ్మలమడుగు పట్టణంలోని నాగలకట్ట యందు కొలువై ఉన్నా చౌడేశ్వరి దేవి జయంతి ఉత్సవాలను చౌడేశ్వరి దేవస్థానం ట్రస్టు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. 650 కలశం బిందెలతో గ్రామోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నాగలకట్ట వీధి నుంచి పలగాడి వీధి మెయిన్ బజార్ మార్కెట్ పాత బస్టాండ్ తాడిపత్రి రోడ్డు మీదుగా బ్రహ్మోత్సవం కొనసాగింది. అమ్మవారి వేషధారణ నృత్యాలు ప్రజలందరినీ విశేషంగా అకట్టుకున్నాయి. పట్టణ నలుమూలల నుండి ప్రజలు చౌడేశ్వరి అమ్మవారి ఆలయానికి విచ్చేసి విచ్చేసి దర్శించి తీర్థప్రసాదాలు అందుకోవడం జరిగింది. అనంతరం భక్తులందరికీ మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ అందించారు. సాయంత్రం నాలుగు గంటల నుండి కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించి రాత్రి 7 గంటల సమయంలో అమ్మవారికి కేక్ కటింగ్, పూజా , మహా మంగళ హారతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ పూజారి హరికిరణ్ పత్రికా ముఖంగా తెలియజేశారు. ఆలయ అలంకరణ ఏర్పాట్లు చౌడేశ్వరి దేవస్థాన ట్రస్ట్ కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరూ పర్యవేక్షించి ఏర్పాట్లు చేశారు.

## వివాహము చేసి న్యాయం చేయండి

### బాధిత మహిళ కవిత విజ్ఞప్తి



కడప అగ్రికల్చర్ మేజర్ న్యూస్ బద్వేల్ మండలం బాలాయ పల్లె దళితవాడ గ్రామంలో నివసిస్తున్న కవిత ప్రేమించి మోసం చేసిన ఉమా మహేశ్వరతో వివాహం చేసి తనకు న్యాయం చేయాలని కోరారు. ఆదివారం ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివాహం చేసుకుంటానని మాయమాటలు చెప్పి తాను గర్భం దాల్చిన తర్వాత కువైట్‌కి వెళ్లపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వివాహం కాకుండానే మగ బిడ్డకు జన్మనిచ్చారని తెలిపారు. మోసం చేసిన భర్త, వారి తల్లిదండ్రులపై, అతనికే వత్తాసు పలుకుతున్న పెద్దమనుషులపై కేసు నమోదు చేసి తనకు న్యాయం చేయాలని కోరారు. కలెక్టర్, ఎస్పీ జోక్యం చేసుకుని కువైట్ లో ఉన్న ఉమామహేశ్వరం ఇండియాకు పిలిపించి తనతో వివాహం జరిపించాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో కలెక్టరేట్ ఎదుట నేను నా బిడ్డతో కలిసి ఆత్మహత్యకు పాల్పడతానని పేర్కొన్నారు.

## సంతోషంగా స్నేహితుల దినోత్సవం



జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్ స్నేహితుల దినోత్సవం సందర్భం గా ఆదివారం నాడు పల్లె ప్రాంతాల్లో, పట్టణ ప్రాంతాల్లో, దూర ప్రాంతాల్లో, వివిధ ప్రదేశాలలో స్థిరపడిన బాల్య మిత్రులు అందరూ ఒకే చోట చేరి ఆనందంగా గడిపారు. జమ్మల మడుగు పట్టణంలోని పిఆర్ హైస్కూల్లో చదువుకున్న స్నేహితులు ఆదివారం రోజు పట్టణంలో ఒక చోట కలిసి ఒకరికి ఒకరు స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే తమ బాల్య మిత్రులంతా కలిసి ఏర్పాటు చేసుకున్న మన పి.ఆర్. హైస్కూల్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ద్వారా తమతో పాటు చదువుకున్న మిత్రులు ఎవరైనా ఇబ్బందుల్లో, కష్టాల్లో ఉంటే వారి కుటుంబాలకు మిత్రులంతా కలిసి తమ వంతుగా ఆర్థికంగా భరోసా కల్పిస్తున్నారు. ఆపద సమయాల్లో వారికి చేయూతగా నిలుస్తున్నారు. అంతేకాకుండా ఎవరైనా మిత్రులు చనిపోతే వారి కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి అందిస్తూ వారి కుటుంబీకులకు నగదు రుపేనా వస్తు రూపేనా సహాయం చేస్తూ ఆదుకుంటున్నారు. ఇదేవిధంగా ప్రతి ఒక్కరు కూడా తమ తోటి విద్యార్థులకు, తమ మిత్రులకు తమ చుట్టుపక్కల వారికి ఏదో ఒక అవసరం గానీ ఇబ్బందులలో గాని ఉంటే వారికి సహాయ సహకారాలు అందించాలని అదే మానవత్వం అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన పిఆర్ హైస్కూల్ సొసైటీ సభ్యులు మరియు బాల్యమిత్రులు పఠాన్ ఖాజా షరీఫ్ ఖాన్, శ్రీనివాసులు, కోవెలకుంట్ల ఖాజా మొహిద్దీన్, అనంతగిరి నరసింహులు, బేపారి మహమ్మద్ మజహర్ అలీ, మార్తల జయవర్ధన్ రెడ్డి, పిట్టా రాముడు, హరి తదితర బాల్యమిత్రులు పాల్గొని స్నేహితుల దినోత్సవాన్ని ఆనందంగా జరుపుకున్నారు.

## ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ సమావేశాన్ని జయప్రదం చేయండి



ఖాజీపేట మేజర్ న్యూస్ భారత విద్యార్థి సంఘం ఈనెల 7,8 తేదీలలో జరగబోయే జిల్లా ప్లీనరీ సమావేశాన్ని జయప్రదం చేయాలని, ఎస్.ఎఫ్.ఐ నాయకులు పిలుపునిచ్చారు అనంతరం ఆదివారం రోజున ఖాజీపేటలో మాజీ మంత్రివర్యులు డాక్టర్ డీ.ఎల్ రవీంద్రరెడ్డి చేతుల మీదుగా కరపత్రం విడుదల చేశారు ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షుడు ఎద్దు.రాహుల్ మాట్లాడుతూ దేశంలో విద్యార్థులకు సమస్య పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న సంఘం ఎస్ఎఫ్ఐ,ఈనెల 7 8 వ తేదీ జిల్లా ప్లీనరీ సమావేశం జయప్రదం చేయాలని, కడప జిల్లాలో అనేక ప్రాంతాలలో హాస్టల్,పాఠశాలలు కళాశాలలో, యూనివర్సిటీలో చదువుతున్న విద్యార్థులకు వారి సమస్యలు తెలుసుకుంటూ వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కా రం చేయటానికి ఎస్.ఎఫ్.ఐ నిరంతరం పోరాడుతుంది కావున,ఈ సమావే శాన్ని విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని రాబోవు రోజుల్లో రాష్ట్రంలో జిల్లాలో విద్యార్థుల సమస్యలు పరిష్కారం కోసం కొత్త నాయకత్వం ముందుకు రావాలని, విద్యాహక్కులను కాపాడే విధంగా నాయకత్వం కృషి చేయాలని, విద్యార్థులకు చైతన్యం కలిగించే విధంగా చేయాలని వారు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి దుగ్గిరెడ్డి.రాజశేఖర్ రెడ్డి ఎస్.ఎఫ్.ఐ నాయకులు అభినయ్ పాల్గొన్నారు.

## చౌడేశ్వరిదేవి దయ అందరిపై ఉండాలి

### జడ్పీటీసీ ఎమ్.రవికుమార్ రెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: చౌడేశ్వరిదేవి అమ్మవారి దయ అందరిపై ఉండాలని వేంపల్లె మండల జడ్పీటీసీ సభ్యుడు ఎమ్.రవికుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక పిరమిడ్ నగర్లో ఉన్న చౌడేశ్వరి దేవి అమ్మవారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఆయనకు శాలువా కప్పి సత్కారం చేశారు. అలాగే పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## చౌడేశ్వరీదేవి పుట్టినరోజు వేడుకలు



మైలవరం మేజర్ న్యూస్ మైలవరం మండలం కర్మలవారిపల్లె వారి పల్లె గ్రామంలో వెలసిన చౌడేశ్వరి అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా అమ్మవారి దర్శనం చేసుకున్న ముద్దనూరు మండల వ్యవసాయ అధికారి వెంకట కృష్ణారెడ్డి. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ తన సొంత గ్రామంలో వెలసిన అమ్మవారిని దర్శించుకుని సకాలంలో మంచి వర్షాలు పడి ప్రతి రైతు పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అలాగే గ్రామం మరింత అభివృద్ధి చెందాలని కోరుకున్నట్లు తెలిపారు. తన సొంత గ్రామంలో గ్రామస్తులు నిర్వహించే ప్రతి కార్యక్రమానికి హాజరై తన వంతు సహాయ సహకారాలు అందించడం గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించడం తన లక్ష్యమని తెలిపారు. ప్రతి మనిషి ఏ స్థాయిలో ఉన్న జన్మనిచ్చిన తల్లిని జన్మనిచ్చిన నేల తల్లి జన్మభూమిని మరువరాదని తెలిపారు. ప్రతి ఒక్కరూ తాము పుట్టిన గడ్డను మరువరాదని, తమ వంతు సహాయ సహకారాలు గ్రామస్తులకు అందించాలని కన్న ఊరి రుణం తీర్చుకోవాలని ఆయన కోరారు. తదనంతరం గ్రామస్తులతో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నదాన స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూతురు ఎం.వి దివ్య శ్రీ కుమారుడు ఎన్వి నిహాల్ రెడ్డి మరియు గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొని అమ్మవారి పుట్టినరోజు వేడుకలు విజయవంతం చేశారు.

## నేడు పుష్పగిరి కంటి ఆసుపత్రి వారిచే వైద్యశిబిరం

వేముల మేజర్ న్యూస్: వేముల మండలంలోని స్థానిక వేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు కడప పుష్పగిరి కంటి ఆసుపత్రి వారిచే రేపు అనగా సోమవారం సోమవారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు ప్రత్యేక కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఒక ప్రకటనలో పుష్పగిరి కంటి ఆసుపత్రి సిబ్బంది తెలిపారు.ఈ వైద్య శిబిరం లో ప్రత్యేక కంటి పరీక్షలు మరియు శస్త్ర చికిత్సలు వేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నిర్వహించబడును అని ప్రభుత్వ వైద్యశాల డాక్టర్లు నర్సులు తెలియచేశారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు వినియోగించుకోవాలని వారు కోరారు.

## శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

### మంత్రి రాంప్రసాద్ రెడ్డి



రామాపురం మేజర్ న్యూస్: శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారమే ప్రభుత్వమే రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. మండలంలోని నల్ల గుట్టపల్లి పంచాయతీలోని బీసీ కాలనీ. కొత్త పల్లె. గ్రామాల్లో ఆదివారం రక్షిత మంచినీటి పథకాన్ని మాజీ శాసన సభ్యులు గడికోట ద్వారకా రెడ్డితో కలిసి వారు ప్రారంభించారు. మండలం లోని నల్లగుట్టపల్లి పంచాయతీకి చెందిన టిడిపి నాయకులు దేరంగుల శ్రీనివాసులు. సిలికాంపల్లి శివారెడ్డి సొంత నిధులతో ఆ గ్రామాలకు మంచినీటి రక్షిత పథకాన్ని కి నిధులు ఇచ్చి బోరు వేయడం హర్షించుతగ్గ విషయం అన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో తాగునీటి సమస్య పైన అధికారులను సర్వే చేయించి సమస్యల గ్రామాలకు వెంటనే తాగునీటి సమస్య పరిష్కరించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం. రమేష్ రెడ్డి. దేరంగుల శ్రీనివాసులు. సిలేకాంపల్లి శివారెడ్డి. మండల టిడిపి నాయకుడు. ఎస్ అంజనారెడ్డి. గడికోట భాస్కర్ రెడ్డి. రమణయ్య యాదవ్. శివశంకర్ రెడ్డి. గడికోట ఆంజనేయ రెడ్డి. కిరణ్ కుమార్ రెడ్డి. గోవిందరెడ్డి. పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా చౌడేశ్వరి జయంతి

### ప్రత్యేక పూజలు భజన సంకీర్తనలు



రాజుపాళెం, మేజర్‌న్యూస్: మండలంలో శ్రీ చౌడేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. ప్రత్యేక పూజలు, అన్నదానాలు, భజన కార్యక్రమాలు నిర్వహించారు. పర్లపాడు, అర్క టవేముల, పగిడాల తొండలదిన్నె, చిన్న జొన్నవరం గ్రామాల్లోవెలిసిన శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారికి పూలతో ప్రత్యేక అలంకరణ అభిషేకాలు పూజలు జరి గాయి ఈ జయంతి ఉత్సవాల్లో పెద్ద ఎత్తున మహిళ లు ప్రజలు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు శ్రీ చౌడేశ్వరి అమ్మవారు భక్తులు కోర్కెలు తీర్చే కల్ప తరువుగా నిలిచి ఉన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని యువకుడు మృతి



మైదుకూరు, మేజర్‌న్యూస్ : మున్సిపాలిటీ పరిధిలోని 167 జాతీయ రహదారిపై ఇందిరమ్మ కాలనీ వద్ద ఆర్టీసీ బస్సును ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో చందు (19) అనే యువకుడు దుర్మరణం చెందగా రాజేష్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. కృతగాత్రుడిని చికిత్స నిమిత్తం 108 వాహనంలో కడపకు తరలించారు. పోలీసులు అందించిన వివరాల మేరకు యు వకులు ఇద్దరు దువ్వూరు మండలం నేలటూరుకు చెందిన చందు, రాజేష్‌లుగా గుర్తించారు. మైదుకూరు పోలీసులు కేసు నమోదు చేసి విచారి స్తున్నారు. వారిద్దరూ స్నేహితులని స్థానికులు తెలిపారు. సొంత పనుల నిమి త్తం ఇద్దరు యువకులు దువ్వూరు నుండి మిట్టమానపల్లెకు వెళుతున్న సమ యంలో ప్రమాదం చోటు చేసుకున్నది. దీంతో స్నేహితుల దినోత్సవం రోజు ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా నిరసన

### ఏపీ మాల మహానాడు అల్లూరి గంగన్న




ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ ఎస్సీ రాజ్యాధికారం కోసం పోరాటం ఆంధ్రప్రదేశ్ మాల మహానాడు అల్లూరి గంగన్న , వర్గీకరణ తో ఒరిగేదేమీ లేదని మాల మహానాడు (కారెం శివాజీ వర్గం) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లూరి గంగన్న తెలిపారు. ఆదివారం స్థానిక పాత బస్టాండ్ సమీపంలోని సుప్రీంకోర్టు తీర్పు వ్యతిరేకంగా అప్పీలుకు పోతామని, అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు తాము వ్యతిరేక మన్నారు. వర్గీకరణతో మాల, మాదిగలు దూరం కావడమే తప్పా ఒరిగేదేమీ లేదన్నారు. అసమానతలు కూడా తగ్గవని వివరించారు. కేవలం రాజకీయ లబ్ది కోసమే బాజపా నాయకులు ఎస్సీ వర్గీకరణ చేశారని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు కు వెళ్ళనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు (కారెం శివాజీ వర్గం) జిల్లా యూత్ ప్రెసిడెంట్ ఇటికెల సుబ్రహ్మణ్యం, జిల్లా కార్యదర్శి ఇల్లూరు శ్రీను, నాయకులు మేసా రవిశేఖర్,మేకల పెద్ద దానం, పండిటి సత్య, వారాధి ఇమ్మానియేలు, కొండాపురం మండల నాయకులు వెంకటేష్, కరుణాకర్, జోసెఫ్, మాల పరిరక్షణ వేదిక జిల్లా అధ్యక్షుడు పందిటి మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# భూ కబ్జా చేశానని తేలితే ఏ శిక్షకైనా సిద్ధం

### వైయస్ మనోహర్ రెడ్డి పై వచ్చిన ఆరోపణలు అవాస్తవం
### నా వ్యక్తిత్వం పులివెందుల ప్రజలకు అందరికీ తెలుసు
### మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



పులివెందుల అర్బన్, మేజర్ న్యూస్ : వైయస్ మనోహర్ రెడ్డి అను నేను భూకబ్జా చేశా అనడం అవాస్తవమని మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పత్రికా ముఖంగా తెలియజేస్తూ పులివెందులలో తమ భూమిని కబ్జా చేశారని బాధితురాలు కర్రె ద్దుల విజయ ముఖ్యమంత్రి చంద్ర బాబుకు ఫిర్యాదు చేయడంపై వైయస్ మనోహర్ రెడ్డి స్పందించా రు. ఈ సందర్భంగా వైఎస్ మనో హర్ రెడ్డి మాట్లాడుతూ తనకు విజయ అనే మహిళ ఎవరో కూడా తెలియదు అని, ఆ మహిళ భూమి ఎక్కడ ఉందో కూడా తెలియదని తాను భూకబ్జా చేశానని ఫిర్యాదు చేసి దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. నా వ్యక్తిత్వం పులివెందుల ప్రజలకు తెలుసన్నారు. తనపై వచ్చిన ఆరోపణలు అవాస్తవమని తాను భూ కబ్జా చేశానని తేలితే ఏ శిక్షకైనా సిద్ధమని ఆయన తెలిపారు. అనవసరంగా దుష్ప్రచారం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. నేను గాని నా అనుచరులు గాని కబ్జాలు చేశామని నిరూపిస్తే దేనికైనా సిద్ధమే అన్నారు.

## వైభవంగా చౌడేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: ఆషాఢ మాస అమావాస్య సందర్భంగా చౌడేశ్వరి దేవి జయంతి ఉత్సవాలను ఆదివారం పట్టణంలోని ఆలయాల నిర్వాహ కులు ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జాము నుంచి ఆలయాల వద్ద భక్తుల సందడి నెలకొంది. అన్ని చౌడేశ్వరిదేవి ఆలయాల వద్ద భక్తులకు అన్నప్రసాద వినియోగం చేశారు. స్థానిక సుబ్బిరెడ్డి కొట్టాలలోని చౌడేశ్వరిదేవి ఆలయంలో అమ్మవారికి విశేష అలంకరణ చేశారు. అమ్మవారిని దర్శించుకునేందుకు ఉదయం నుంచి క్యూలో నిలిచారు. సుబ్బిరెడ్డి కొట్టాలలోని చిన్నచౌడేశ్వరిదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు అలంకరణ, అమ్మవారి భక్తి గీతాలు ఆలపించి భజనలు చేశా రు. స్థానిక వసంతపేటలోని చౌడేశ్వరిదేవి ఆలయంలో జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి అలంకరించారు. భక్తులకు అన్నప్రసాద వినియోగం చేశారు. ఆర్టీపీపీ రోడ్డులోని అష్టభుజ మహాచౌడేశ్వరిదేవి ఆలయంలో అమ్మవారిని సుందరంగా అలంకరించారు. భక్తులకు అన్నప్రసాద వినియోగం చేశారు. స్థానిక వినాయకనగర్లోని చౌడేశ్వరిదేవి ఆలయంలో, ఆర్ట్స్ కళాశాలరోడ్డులోని చౌడేశ్వరిదేవి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, జపహోమాదులతో పాటు భక్తులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారి మూలవిరాట్ను పూలతో సుందరంగా అలంకరించారు. అన్ని చౌడేశ్వరిదేవి ఆలయాలలో అమ్మవారి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కొన్ని ఆలయాల నిర్వాహకులు సాయంత్రం అమ్మవారి ఉత్సవ విగ్రహానికి గ్రామోత్సవం నిర్వహించారు.

# హెల్మెట్ దారణపై ర్యాలీ

కడప మేజర్ న్యూస్ : కడప నగరం ఎన్జీఓ కాలనీ లోని బాసట చిల్డ్రన్ హోమ్ ఆధ్వర్యంలో హెల్మెట్ దారణ అనే అంశంపై కడప నగరంలోని చిన్న చౌక్ పోలీస్ స్టేషన్ నుండి అప్సర సర్కిల్ వరకు హెల్మెట్ అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగినది. హెల్మెట్ ధరించండి ప్రమాదాలను నివారించండి, హెల్మెట్ ను నిర్లక్ష్యం చేయకండి మీకోసం మరియు మీకోసం నిరీక్షిస్తున్న వారికోసం, మోటారు వాహనాల చట్టంలోని సెక్షన్ 129 ప్రకారం, బైక్ నడుపుతున్నప్పుడు 4 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న వ్యక్తులందరూ రక్షణాత్మక తలపాగా ధరించాలి. రైడర్ మరియు వారి ప్రయాణీకుడు ఇద్దరూ హెల్మెట్‌లను ధరించాలి, సెక్షన్ 194 డి ఎం వి యాక్ట్ హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేస్తే రూ. 1000 వరకు జరిమానా మరియు డ్రైవింగ్ లైసెన్స్ మూడు నెలల పాటు రద్దు చేయబడుతుంది. ఈ కార్యక్రమంలో చిన్న చౌక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, బాసట. చిల్డ్రన్ హోమ్ సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు



బి. కొత్తకోట, మేజర్‌న్యూస్ : బి. కొత్తకోట పట్టణంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత నమోదు కార్యక్రమాన్ని జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు ముమ్మరంగా చేపట్టారు. ఆదివారం స్థానిక జ్యోతి బస్టాండ్ లో ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ జాయింట్ సెక్రెటరీ సైలాని షాకీర్ భాష ఆధ్వర్యంలో పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు షాకీర్ భాష మాట్లాడుతూ తంబళ్లపల్లి నియోజకవర్గంలో సుమారు 2600 మంది పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు చేసుకున్నారన్నారు. జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ప్రజలు నుంచి మంచి స్పందన వస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ బాషా, నాయకులు ఖలీల్, ప్రసాద్, నాగేంద్ర, వెంకీ, గంజి, సుధాకర, రోహి త్, ప్రశాంత్, రాజా, చైతన్య, చందు, మగ్గం రమణ, జనసేన పార్టీ అభిమా నులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## చౌడేశ్వరిదేవి దయ అందరిపై ఉండాలి

### జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్ : చౌడేశ్వరిదేవి అమ్మవారి దయ అందరిపై ఉండాలని వేంపల్లె మండల జడ్పీటీసీ సభ్యుడు ఎమ్.రవికుమార్ రెడ్డి అన్నా రు. ఆదివారం స్థానిక పిరమిడ్ నగర్లో ఉన్న చౌడేశ్వరి దేవి అమ్మవారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ నిర్వాహ కులు ఆయనకు శాలువా కప్పి సత్కారం చేశారు. అలాగే పెద్ద ఎత్తున అన్నదా న కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి భారతి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## సుప్రీం కోర్టు యస్సీ వర్గీకరణకు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ నిరసన

### మాలలు మేలుకోండి అన్యాయం జరుగుతుంది
### ఏ.పి. బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాలఓబయ్య



కమలాపురం మేజర్ న్యూస్ ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కు నిరసిస్తూ ఏపీ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాల ఓబయ్య ఆధ్వర్యంలో , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు బాల ఓబయ్య మాట్లాడుతూ మాల సహోదరులు మత తత్వ పార్టీ మత్తులో నుండి కూటమి ప్రభుత్వం యొక్క కుట్రలు, కుతంత్రాల నుండి బయటికి రావాలి అంటూ, పిలుపునిచ్చారు మాలలు చెట్టు నీడలో ఉంటున్నామనుకుంటున్నారు. కానీ పాము పడగ నీడలో వున్నాము అని తెలియక భ్రమలో ఉంటున్నాము అన్నారు.యస్సీ వర్గీకరణ చేయడం వలన మాలలకు అన్యాయం జరుగుతుంది.కావున ఇప్పటికైనా మాలలు మొల్కొని బయటకు వచ్చి ఉద్యమబాట పట్టి కోర్టు ఆర్డర్ ను ఉపసంహరించుకొనేంత వరకు పోరాటం చెయ్యాలి అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు బి. విజయ మరియు జిల్లా అధ్యక్షుడు దావీదు మాలమహానాడు బిరు విల్సన్ వర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్, గౌరవ అధ్యక్షులు ప్రకాశం, కిశోర్, మరియు నియోజకవర్గంలోని కార్యకర్తలు పాల్గొన్నారు..

# కడపలో ఎమ్మెల్యే మాధవి రెడ్డి బిజీబిజీ



కడప ఐటిఐ సర్కిల్, మేజర్‌న్యూస్: కడప నగరంలో ఆదివారం ఎమ్మెల్యే మాధవి రెడ్డి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస్ రెడ్డి లు బిజీ బిజీగా గడిపారు. నగరంలోని పలు ప్రారంభోత్సవ కార్యక్రమాలలో వాళ్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కడప నగరంలో నభికోట లో చౌడమ్మ గుడి లో అమ్మవారి పుట్టిన రోజు సందర్భంగా పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. కడప నగరంలోని గురుకుల్ విద్యవిదయ్య పీట్ స్కూల్ నందు ఫ్రీ మెడికల్ క్యాంపు లో పాల్గొన్నారు. ఆ తరువాత నగరంలో వై జంక్షన్ వద్ద ఉన్న ఇండియన్ బ్యాంక్ దగ్గర రోడ్ ప్రారంభోత్సవం అనంతరం 11 డివిజన్ శ్రీనివాస రాజు ఇంటి సందులో రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. కడప నగరంలో పోలీసు గ్రౌండ్ లో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ లో పాల్గొని విజేతలకు కప్ అందజేశారు. కడప నగరంలా నీ ఆర్టిసి డిపో వద్ద నూతన బస్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. కడప నగరంలోని రవీంద్ర నగర్‌లో షమిరియా మస్జిద్ గురువును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

# ఎస్సీ వర్గీకరణతో ఒరిగేదేమీ లేదు

**రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లూరి గంగన్న**




ప్రొద్దుటూరు మేజర్ న్యూస్: ఎస్సీ వర్గీకరణ తో ఒరిగేదేమీ లేదని మాల మహానాడు (కారెం శివాజీ వర్గం) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లూరి గంగన్న పేర్కొన్నారు. ఆదివారం స్థానిక పాత బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు తాము వ్యతిరేక మన్నారు. వర్గీకరణతో మాల, మాదిగలు, ఇతర ఉపకులాలతో దూరం కావడమే తప్పా ఒరిగేదేమీ లేదన్నారు. అసమానతలు కూడా తగ్గవని వివరించారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే బాజపా నాయకులు ఎస్సీ వర్గీకరణ చేశారని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు కు వెళ్ళనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు (కారెం శివాజీ వర్గం) జిల్లా యూత్ ప్రెసిడెంట్ ఇటికెల సుబ్రహ్మణ్యం, జిల్లా కార్యదర్శి ఇల్లూరు శ్రీను, నాయకులు మేసా రవిశేఖర్, పెద్ద దానం, పందిటి సత్య, వారాధి ఇమ్మానియేలు, కొండాపురం మండల నాయకులు డి.వెంకటేష్, టి.కరుణాకర్, బి.జోసెఫ్, మాల పరిరక్షణ వేదిక జిల్లా అధ్యక్షుడు పందిటి మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# చౌడేశ్వరి దేవి ఆశీస్సులతో ప్రజలు ఆనందంగా జీవించాలి

**శ్రీరామ్ చినబాబు, డీఎస్పీ డి.కొండయ్య నాయుడు**



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : శ్రీచౌడేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో ఆనందంగా జీవించాలని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు ఆకాంక్షించారు. మదనపల్లి పట్టణం నీరుగట్టువారి పల్లిలో ఘనంగా శ్రీచౌడేశ్వరి దేవి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.శ్రీచౌడేశ్వరి దేవి జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి రక్తదానంతోపాటు అన్నదానం కార్యక్రమాలు చేశారు.ఈ వేడుకలకు తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, డీఎస్పీ డి.కొండయ్య నాయుడుతో సహా పలువురు హాజరయ్యారు. వారికి ఆలయ కమిటీ సభ్యులు సాదర స్వాగతం పలికారు.అనంతరం పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.అమ్మవారి ఆశీస్సులు ప్రజలకు ఉండాలని ఆకాంక్షించారు.డీఎస్పీ కొండయ్య నాయుడుని పూలమాల వేసి శాలువాతో సత్కరించారు.తీర్థ ప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో తొగటవీర క్షత్రియ సంఘం అధ్యక్షులు పురాణం చంద్రశేఖర్,ట్రజరర్ రామిశెట్టి రత్నమయ్య,సెక్రటరీ పవన్ కుమార్,గుండ్లపల్లి యుగేశ్వర్ బాబు (పెదబాబు),మాజీ అధ్యక్షులు, ఉప్పు రామచంద్ర,మోడెం సిద్దప్ప,కమలామద్రి కృష్ణ,నీలకంఠ, మోడెం నాగరాజు, వెంకటేష్ ,ప్రభాకర్, లోకేష్,మోడెం శివకుమార్,బావ నారాయణ,శంకర,తొగట వీర క్షత్రియ సంఘం నేతలు పాల్గొన్నారు.

# రాతి కూసాలు విరగగొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి

**బత్తినవాండ్లపల్లె శ్రీనివాసులు రెడ్డి**



వీరబల్లి, మేజర్ న్యూస్ : వీరబల్లె మండలంలోని మట్లి గ్రామపంచాయతీ బత్తిన వానపల్లి సమీపాన గల గంగమ్మ గుడి వెనుక భాగాన పొలంలో అదే గ్రామానికి చెందిన బత్తిన వానపల్లె శ్రీనివాసులు రెడ్డి పొలంలో కూసాలు విరగగొట్టిన అరిపే చర్యలు తీసుకోవాలని ఆయన రాయచోటి రూరల్ సిఐతో పాటు వీరబల్లె ఎస్సై చంద్రమోహన్‌ను కూడా ఆశ్రయించినట్లు తెలిపారు. తమ పొలంలో గత కొన్ని ఏళ్ళ క్రితం సర్వేయెర్ ను తీసుకొచ్చి సర్వే చేయించుకొని తమ ఆదీనంలో ఉన్న పొలం వరకు తాము హద్దులు చూసుకొని రాతి కూసాలు నాటుకున్నామని తమకు గిట్టని వారు అదే గ్రామానికి చెందిన మడితాటి సుజాత కృష్ణారెడ్డి ఆంజనేయులు రెడ్డిలు రాత్రి పూట కూసాలు విడగొట్టి తాము విరగగొట్టలేదని అదే గ్రామస్తులతో ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటున్నారని సంబంధ పోలీసులు విచారించి కుసాలు విరగొట్టిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# మాతమ్మ తల్లిని దర్శించుకున్న పంతగాని

మొదటిపేజీ తరువాయి



సమస్యలు ఉంటే తన శక్తి మేరకు పరిష్కరించేందుకు కృషి చేస్తానని, ముఖ్యంగా టిడిపి కార్యకర్తల కు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, దళితుల సమస్యలు కూడా పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో పని చేస్తానని ఆయన తెలియజేశారు. మాతమ్మ తల్లి ఆశీస్సులు రాష్ట్ర ప్రభుత్వం పై, ముఖ్యమంత్రి ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు పై,రాష్ట్ర ప్రజలపై ఉంటూ అందరు బాగుండాలని,అందులో నేనుండాలని ఆయన అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కృష్ణమ నాయుడు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన ఆర్.జె.వెంకటేష్



మదనపల్లె టౌన్, మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అన్నమయ్య జిల్లా మదనపల్లి పట్టణానికి చెందిన టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు తనను ఎంతో ఆప్యాయంగా పలకరించారన్నారు.పార్టీలో కష్టపడి పని చేసిన వారికి వైకాపా ప్రభుత్వ హయాంలో కేసులతో ఇబ్బందులు పడిన వారికి పార్టీలో, నామినేటెడ్ పోస్టుల్లో సముచిత స్థానం కల్పించాలని కోరడం జరిగిందన్నారు.గత ఐదు సంవత్సరాలలో ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొని పార్టీ గెలుపు కోసం పనిచేసిన నిజమైన తెలుగుదేశం నాయకులను గుర్తించాలన్నారు.వీటిపై చంద్రబాబు సానుకూలంగా స్పందించి పార్టీ గెలుపు కోసం పనిచేసిన వారికి తొలి ప్రాధాన్యతనిస్తామని హామీ ఇచ్చారన్నారు. అదే విధంగా శాసనసభ్యులు షాజహాన్ బాషాతో కలిసి మదనపల్లె నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేయాలని సూచించారన్నారు.

# రెవెన్యూ భూబాధితులకు అండగా పోరాడుతాం

మొదటిపేజీ తరువాయి

సబ్ కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు.రాష్ట్రంలోని 26 జిల్లాలలో భూ ఆక్రమణలు జరిగినట్లు చాలామంది బాధితులు మా దృష్టికి తీసుకురావడం జరిగిందని వీటన్నింటిపై ఇదివరకే సీఎం చంద్రబాబు నాయుడుతో మాట్లాడడం జరిగిందని తెలిపారు.భాదితులకు అండగా సిపిఐ నిలబడుతుందని,రెవెన్యూ భూబాధితులతో ఈ నెల 20న విజయవాడలో సమావేశం ఏర్పాటు చేసి మీ సమస్యలపై సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని స్పష్టం చేశారు.బాధితులకు న్యాయం జరిగే వరకూ పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు.సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి ఈశ్వరయ్య మాట్లాడుతూ మదనపల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలో రెవెన్యూ అధికారులు భూకబ్జాదారులు కలిసి రాజకీయ అండదండలతో వెయ్యి ఎకరాలకుపైగా ప్రభుత్వ భూములు వాగులు,వంకలో చెరువులు కబ్జాలు చేశారని,ఈ నేపథ్యంలోనే వీరు ప్రభుత్వ రికార్డును పూర్తిగా దగ్ధం చేశారన్నారు.రెవెన్యూ ప్రధాన కార్యదర్శి సిసోడియ మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఒక్కరోజు పిర్యాదులు స్వీకరిస్తేనే ఐదు వందలకు పైగా పిర్యాదులు వచ్చాయని,రెవెన్యూ డివిజన్ పరిధిలో వేలాది మంది పేదలు కబ్జాదారులు కూరల్లో చిక్కుకున్నారని వీరందరికీ విముక్తి కలిగించాలన్నారు. భూ బాదితుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు సీపీఐ బాధితులకు అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు,సహాయ కార్యదర్శి మహేష్,కార్యవర్గ సభ్యులు కృష్ణప్ప,సాంబశివ,సుధీర్ కుమార్,మనోహర్ రెడ్డి,సుమిత్ర,నియోజకవర్గ కార్యదర్శి కె.మురళి,మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# ధోబి ఘాట్‌ను పునరుద్ధరించాలి

**ఎస్సీ సెల్ అధ్యక్షుడు కాకి ఋషికేశవ**



అట్లూరు, మేజర్‌న్యూస్ : అట్లూరు గ్రామానికి చెందిన 60 రజక కుటుంబాలు 2019 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేశారని కారణం తో అట్లూరులో రజకుల కోసం నిర్మించిన ధోబి ఘాట్‌ను కొందరు ఉద్దేశ పూర్వకంగా వైకాపా నాయకులు పగలగొట్టడం అప్పట్లో సంచలనంగా మారిందని ఆ విషయంపై పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇచ్చిన పోలీసులు పట్టించుకున్న పాపాన పోలేదని అట్లూరు తెలుగు దేశం పార్టీ రజక సామాజిక వర్గానికి చెందిన నాయకుడు పుట్లంపల్లి వెంకటయ్య , బద్వేల్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కాకి ఋషికేశవ లు ఆదివారం దోబీ ఘాటును సందర్శించి విమర్శించారు 2024 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి రాష్ట్రంలో భారీ మెజార్టీ సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు ప్రభుత్వం వెంటనే గత ప్రభుత్వంలో దోబీ గాట్ ను పగలగొట్టి ,మోటారు పైపులను దొంగలించిన వారిపై కఠినంగా శిక్షించి వారిపై చట్టపరమైన చర్యలుతీసుకొని, దోబీ గాట్ ను పునరుద్ధరించాలని రజకులకు వృత్తి పై గౌరవం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు గతంలో అధికారంతో రజకులను ఎస్సీలను ఇబ్బందులకు గురి చేశారన్నారు అలాగే గత వైసిపి ప్రభుత్వం లో మండలంలో జరిగిన అవినీతి మొత్తం బయటకు తీయాలని వారు అధికారులను డిమాండ్ చేశారు.

సూర్య
www.SURYAA.com

గత 17 సంవత్సరాల నుంచి దిగ్విజంగా నడుపబడుతన్న
సూర్య దినపత్రికకు విలేకరులు కావలెను

కడప జిల్లా - కలెక్టరేట్, ఎర్రముక్కపల్లి, రిమ్స్, దువ్వూరు, ప్రొద్దుటూరు రూరల్, వి.ఎన్.పల్లి, కొండాపురం, దువ్వూరు.

అన్నమయ్య జిల్లా : తంబళ్ళపల్లి, మొలకల చెరువు, గుర్రంకొండ, సంబేపల్లి, కలకడ.

సంప్రదించాల్సిన నెంబర్లు :
9177345622, 9491490468, 8897594213